ప్లాటు వేలం అమ్మకము

సికింద్రాబాద్, జనరల్ బజారు ఎదుట సిమెంట్ రోడ్డు పై గల 108 చ. గ. ప్లాటు, దీనిలో రెండంతస్తుల గ్లాకు ఫౌండేషను వేసి యున్నట్టి దానిని 1958 డిసెంబర్ 7 వ తేది ఆదివారం ఉ॥ 10-0 గం॥ వేలం చేయబడును.

ముసాదక్ & కంపెని
గవర్నమెంట్ ఆక్షనీర్స్
ఛత్తాబజార్, కార్బిస్ రోడ్, హైదరాబాద్.

సంపుటం 11 సంచిక 321

స్థాపితం 1925 రిజిస్టరు నంబరు 45

గోలకొండపత్రిక

4—12—1958 హైదరాబాద్ గురువారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

గొప్పవేలం అమ్మకము

విజయనగర్ కాలని (ఆసఫ్‌నగర్)లో అదనాన్ బదర్స్ కట్టెల డిపో ఎదుట నవీన పద్ధతులలో అన్నిసౌకర్యాలు గలట్టి ఇల్లు నెం. ఎ-4-270 ని 1958 డిసెంబర్ 7 వ తేదీ ఆదివారం ఉ॥ 10-00 గం. వేలం వేయబడును.

హఫీజ్ & కంపెనీ, ఆక్షనర్స్
సుచిలీమాన్, హైద్రాబాద్.

ఉద్యోగుల సమర్థతనుబట్టి పైహోదాలకు ప్రొమోషన్లుజరగతి

భారతదేశంలో పెట్రోలియం నూనె పరిశ్రమ

అభివృద్ధికి ప్రభుత్వం ఇతోధికంగా కృషి చేయగలదని శ్రీ మాలవీయ వివరణ

న్యూఢిల్లీ, డిసెం 3

దేశాన్ని పారిశ్రామికం చేయుటకు సాధారణ స్థాయిలో భారతదేశం తన నూనెసంపదను అభివృద్ధిపరచుకొనగలదని కేంద్ర గనులు, నూనె శాఖల మంత్రి కె.డి. మాలవీయ నేడు ప్రకటించారు.

ఆసియా మధ్య ప్రాచ్యాలలో పెట్రోలియమ్ సంపదను అభివృద్ధి పరచడాన్ని గూర్చి ఇక్కడ అంతర్జాతీయ విద్వత్‌గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ మాలవీయ పైవిధంగా అన్నారు. భారతప్రభుత్వం క్రమబద్ధముగా తన నూనెసంపదను వినియోగములోనికి తెచ్చేవిధానాన్ని అమలు జరుపుతున్నదని ప్రయివేటు కంపెనీలే దేశపు అన్ని అవసరాలను తీర్చాలనే పాతశాసన విధానాన్ని ప్రభుత్వము ఇప్పుడు అనుసరించడంలేదని అన్నారు అయితే పరిశ్రమకానికి పరిస్తుతం విదేశీ కంపెనీల చేతులలోగల నూనెవ్యాపారాన్ని స్వాధీనం చేసుకొనే ఉద్దేశము లేదన్నారు.

ఈ గోష్ఠిని ఆసియా దూరప్రాచ్య ఆర్థికసంఘం ఏర్పాటుచేసినది. దీనికి 29 దేశాలనుండి దాదాపు నూరుగురు నూనెనిపుణులుహాజరవుతున్నారు విదేశ దిగుమతులపై ప్రస్తుతం ఆధారపడుతున్న ఆసియాదేశాల నూనెసంపదను గూర్చి వాస్తవాన్ని బయలు పరచడమే ఈ గోష్ఠి ఉద్దేశం.

భారతదేశంలో భూగర్భ నూనె సంపదను వెలికి తీయడానికి చేస్తున్న కృషిలో లభిస్తున్న విజయాన్ని ప్రస్తావిస్తూ శ్రీ మాలవీయ యు.ఎస్.ఎస్.ఆర్., రుమేనియా దేశాల నిపుణుల సమష్టి కృషి వినియోగించుకొంటున్నామనీ, ఈసందర్భంగా భారతదేశానికి యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్, జర్మనీ స్విట్జర్‌లాండ్‌లనుండి కొంతసహాయం లభించినదని అన్నారు. ఈ గోష్ఠిలో రూపొందించబడే సలహాలు అభివృద్ధియాల వలన పెట్రోలియం పరిశ్రమ అభివృద్ధికి ఇతోధికప్రోత్సాహంలభించగలదని శ్రీ మాలవీయ ఆశించారు.

ఇత్తడిబేడలు, అరకాన్లు, పైసల చెలామణీ రద్దు

న్యూఢిల్లీ, డిసెం 3

గత జూలైలోనే ప్రకటించినట్లు ఇత్తడి బేడ, అరకానీ, పైసనాణెములు 1959 జనవరి 1వ తేదీనుంచి చెల్లనేరవంటూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ [ఆర్థిక వ్యవహారాలశాఖ] నేడొక పత్రికా ప్రకటన చేసింది.

అయితే ప్రభుత్వ వ్యవహారాలను చూస్తున్న రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలూ, ప్రభుత్వట్రెజరీలూ, సబ్‌ట్రెజరీలూ వాటిని 1959 జూన్ 30వ తేదీవరకూ స్వీకరించినా, ప్రజలు వీలైనంతవరకూ వాటిని 19.9 జనవరి 1వ తేదీలోగానే మార్చుకోవడం మంచిదని సలహా యివ్వడమయింది— అలా చేసినట్లయితే, వారు అనవసరముగా అసౌకర్యానికి గురికారు.

అయితే వీటిని కంగారుగాతక్కువ ధరకు మార్చుకోవలసిన అవసరం లేదు. ఏమంటే బొంబాయి, కలకత్తా, మద్రాసు, కాన్పూరు, న్యూఢిల్లీ, బెంగుళూరు, నాగపూర్‌లలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా యిష్యూ శాఖలు 1959 జూన్ 30వ తేదీ తరువాత కూడా తిరిగి ప్రకటించేవరకూ వాటిని స్వీకరిస్తారు.

'కుంభకోణం' పద ప్రయోగం

ఈ రాష్ట్రంలో పార్లమెంటరీ విరుద్ధం కాదని స్పీకర్ రూలింగ్

హైద్రాబాద్, డిసెం 3

'కుంభకోణం' అనే పద ప్రయోగం యిక్కడ (ఆంధ్ర ప్రదేశ్)లో పార్లమెంటరీ విరుద్ధం కాదని స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు నేడు శాసన సభలో రూలింగ్ యిచ్చారు.

శ్రీ పి. నర్సింగరావు కడెం డాం క్రింద భూములకు నీటిని సరఫరా చేయడంలో పక్షపాతం జరుగుతుందనడానికి కుంభకోణం జరుగుతుందని అనగా శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ 'కుంభకోణం' అనడం పార్లమెంటరీ విరుద్ధం కాదా? అని ప్రశ్నించారు.

అది మద్రాసులో పార్లమెంటరీ విరుద్ధమేనని శ్రీ రంగనాథ మొదలియార్ అన్నారు.

స్పీకర్: మద్రాసులో అలా కావచ్చు కాని ఆకుంభకోణం బాధపడలేక యిక్కడికి వచ్చాము. అందువలన యిక్కడ కాదు.

మొదలియార్; మీరలా అన్నందుకు చాల విచారిస్తున్నాను.

—...

క్రికెట్ టెస్టుపోటీ డ్రా

బొంబాయి, డిసెం 3

ఇండియా, వెస్టు ఇండీస్ జట్టుల మధ్య జరిగిన క్రికెట్ పోటీ నేడిక్కడ డ్రాగా ముగిసింది. గత ఐదురోజులుగా బ్రాబోర్నె స్టేడియంలో యీ ఆటజరిగింది.

అడిషనల్ కలక్టర్లు

నియమించాలనే ప్రతిపాదన ఉన్నట్లు ముఖ్యమంత్రి

హైద్రాబాద్, డిసెంబరు 3

ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవ రెడ్డి నేడు శాసన మండలిలో శ్రీకొల్లా వెంకయ్య ప్రశ్నకు జవాబిస్తూ పని పెరిగినందున ప్రతి జిల్లాలో అడిషనల్ కలక్టర్‌ను నియమించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు ప్లానింగ్ అభివృద్ధి విభాగాన్ని వేరుచేసి అట్టి అడిషనల్ కలక్టర్ ఛార్జిలో ఉంచవచ్చునన్నారు.

జిల్లాలకు కమీషనర్లను వేసే ప్రతిపాదన ఉన్నదా అని ప్రశ్నించగా కలక్టర్ అధికారాలను మరే అధికారికైనా మార్చడం సాధ్యంకాదనీ, కొన్ని కాగితాలనుకలక్టర్ స్వయంగా చూడవలసి ఉంటుందనీ ఆంధ్రప్రదేశులో జిల్లాలు పెద్దవి గనుక అదనపు కలక్టర్లను నియమించాలనే ప్రతిపాదన ఉన్నదనీ ముఖ్యమంత్రిఅన్నారు. ఈవిషయమై ఆర్థిక వ్యవహారాలు పరిశీలించబడుతున్నవనీ, త్వరలోనే నిర్ణయం గైకొనబడుతుందనీ ఆయన న్నారు.

అరెస్టుచేయబోయిన సబిన్స్‌పెక్టర్ హత్య

పాకిస్తాన్ జాతీయుని చర్య

జునాగడ్, డిసెం 3

విదేశీయుల చట్టంక్రిందఒక కేసులో పోలీసులు గాలిస్తున్న ఒక పాకిస్తాన్ జాతీయుని ఇస్వారియా గ్రామంలో అరెస్టు చేయబోయిన పోలీసు సబిన్స్‌పెక్టర్‌ను అతడు కాల్చిచంపాడు.

ప్రభుత్వశాఖలకు, ముఖ్య మంత్రులకు శ్రీ నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, డిసెం 3

అధిక హోదాలకు ప్రొమోషన్లు మెరిట్‌పై చేయాలని ప్రధాని నెహ్రూ ప్రభుత్వ శాఖలకు, ముఖ్యమంత్రులకు సూచించారు.

శ్రీ నెహ్రూ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ పరిపాలనా విధానంలో ఎక్కువ సమర్థతా పొదుపును గూర్చి తాను తరచు వారికి లేఖలు వ్రాస్తుంటానన్నారు.

పనిని యింకా వికేంద్రీకరించాలనీ, వైభృపై తరచు వ్రాయరాదనీ, ఎక్కువ హోదాలకు సమర్థతపై ప్రొమోట్ చేయాలనీ తాను సూచించానన్నారు.

కాలం, శక్తి వ్యర్థమవకుండా నిరోధించే మార్గాల పరిశీలనకు ఒక కమిటి నియమించబడిందన్నారు. యీ కమిటి సిఫార్సులపై యిప్పటికే కొన్ని ఫలితాలు సాధించబడినవి.—

గవర్నర్ శ్రీ ప్రకాశ పాకశాస్త్ర ప్రావీణ్యం

సూరత్, డిసెం 3

లండన్‌లో ఐదుగురు భారతీయ విద్యార్థులు పూరీలు, కూరలు చేయడానికి ఆరు గంటలు పట్టింది. వారు చివరకు జయించారు. కాని మళ్ళీ వంట గదిలో అడుగుపెట్టరాదని నిర్ణయించుకొన్నారు.

ఆ విద్యార్థులలో ఒకరైన ప్రస్తుత బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ నేడిక్కడొక పాఠశాల భవనానికి శంకుస్థాపనం గావిస్తూ విద్య నిత్యావసరాలకు పనికి వచ్చేదిగా ఉండాలంటూ తమ పాకశాస్త్ర ప్రావీణ్యాన్ని తెలియజేసే ఈ సంఘటనను వివరించారు.

ఎగుమతుల వ్యాపారం

పెరిగే సూచనలున్నట్లు కేంద్ర మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెం 3

కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహద్దూర్ శాస్త్రి నేడు లోకసభలో ఎగుమతి వ్యాపారం, వస్త్ర పరిశ్రమ పరిస్థితిపై చర్చనుప్రారంభిస్తూ భారతదేశ ఎగుమతుల ఆదాయం భవిష్యత్తులో పెరగగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు. ఈ సంవత్సరం తొలి అర్ధభాగంలో ఆదాయం లోరు 50 కోట్లు తగ్గిందని ఆయనన్నారు. అయితే జూలైనుండి మళ్ళీ పరిస్థితి ఆశాజనకంగా మారింది.

ఇటీవల మాంట్రియల్‌లోనూ, న్యూఢిల్లీలోనూ జరిగిన సమావేశాల వలన భారతదేశ ఎగుమతుల వ్యాపారం పెరగగలదనే ఆశాభావం పెరిగిందనికూడ ఆయనన్నారు.

అమెరికా, పశ్చిమ ఐరోపా దేశాలలోని ఆర్థిక ప్రతిష్టంభన భారతదేశ ఎగుమతులు తగ్గడానికి ఒక కారణమన్నారు.

3 విశ్వవిద్యాలయ బిల్లులకు ఆమోదం

మండలిలో ఆంధ్ర విశ్వవిద్యాలయ బిల్లులోని ఒక అంశానికి శ్రీ గోవిందరాజులు వ్యతిరేకత

హైద్రాబాద్, డిసెంబరు 3

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి లోగడ శాసనసభ ఆమోదించిన మూడు విశ్వవిద్యాలయ బిల్లులనూ నేడు ఆమోదించినది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ బిల్లు నిజాం విధించిన చార్టర్ స్థానే సంకల్పించబడింది. కొత్తశాసనంప్రకారం గవర్నర్ ఛాన్సలర్‌గా ఉంటారు. వైస్ ఛాన్సలర్, సెనేట్, సిండికేట్, అకడమిక్ కౌన్సిల్ సభ్యుల పదవీకాలం ఐదేండ్లు ఉంటుంది. వైస్‌ఛాన్సలర్ నియామకంలో ఢిల్లీ విశ్వవిద్యాలయ పద్ధతి అనుసరించబడుతుంది.

వైస్‌ఛాన్సలర్ నియామకం విషయంలోనూ, యితర విషయాలలోనూ మూడు విశ్వవిద్యాలయాలలో ఏకత్వ సాధనకుగాను సవరణబిల్లులుగా ఆంధ్ర విశ్వ విద్యాలయబిల్లు, తిరుపతి విశ్వ విద్యాలయబిల్లు ఉన్నవి.

సభ నేడు తిరిగి సమావేశంకాగానే అనధికార కార్యక్రమానికి బదులు, ఉస్మానియా బిల్లుపై చర్చ జరగడానికి 29 వ నియమాన్ని సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు.

బిల్లులోని మిగిలిన 34 క్లాజులకూ 33సవరణలు ప్రతిపాదించబడినవి. అవి ఉపసంహరించుకోబడటమో, తోసివేయబడటమో జరిగింది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్ సవరణపై ఓటింగ్ జరగగా అనుకూలంగా 16 వ్యతిరేకముగా 87 తటస్థంగా ముగ్గురు తేలారు. తమ పార్టీసూచనలేమీకూడ మంత్రి చే ఆమోదించబడలేదని మక్దూం అన్నారు. ఈ బిల్లు ప్రజలకు విద్యార్థులకు వ్యతిరేకంగా ఉందన్నారు.

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు చర్చకు జవాబు చెబుతూ యీ మార్పు మంచికే నన్నారు. ఓటింగ్ జరగకుండా ఉస్మానియా బిల్లు ఆమోదించబడింది.

ఆతరువాత ఆంధ్ర విశ్వవిద్యాలయ బిల్లుపై జరిగిన చర్చలో వామిక్షేత్రెడ్ సభ్యుడైన తిరుపతి విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ గోవిందరాజులు వాయుడు ప్రసంగిస్తూ ఫీజు వసూలు, విద్యార్థుల ప్రవేశం మున్నగు అంశాలపై ప్రభుత్వానికి ఉత్తర్వులు చేసే అధికారాన్ని మినహాయించే అంశాన్ని వ్యతిరేకించారు.

వెంకటేశ్వర విశ్వ విద్యాలయ బిల్లు, దీనివలెనే ఉన్న ఆంధ్ర విశ్వ విద్యాలయ బిల్లును సభ ఆమోదించినది.

నేడు జరిగిన చర్చలో శ్రీయుతులు కాళోజి నారాయణరావు, అవసరాల రామారావు, ఎం. వి. శాస్త్రి, గుంటూరు భావనయ్య, పి శ్రీరామమూర్తి, గుట్టా రాజారావు, వై ఎస్. రావు, శ్రీమతి కడప రామసుబ్బమ్మ పాల్గొన్నారు

ఒక క్రిమినల్ కేసులో ముద్దాయిలందరినీ విడుదల చేయించడంలో పాలక పక్షం జోక్యం కల్గించుకొన్నదని ఆరోపిస్తూ శ్రీ కొల్లా వెంకయ్య (కమ్యూ) నోటీసుయిచ్చిన వాయిదా తీర్మానానికి అంతకుముందు అధ్యక్షుడు పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు అనుమతి నిరాకరించారు.

రాష్ట్రపతి 74వ జన్మదినోత్సవ వేడుకలు

న్యూఢిల్లీ, డిసెం 3

నేడు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ 74వ జన్మదినోత్సవం నేటి ఉదయం ముందుగా ప్రధానినెహ్రూ, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఆయన యింటికి వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు. లోకసభస్పీకర్, కేంద్రమంత్రులు తదితర ప్రముఖులు కూడ ఆయన యింటికి వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రపతి భవనం సిబ్బంది వందనాన్ని సమర్పించినది. ఒక అభినందన పత్రాన్ని కూడ సమర్పించినది. మొగల్ గార్డెన్సులో అనేకమంది పిల్లలు, పెద్దలుచేరి రాష్ట్రపతిని అభినందించారు.

రాష్ట్రపతి గౌరవార్థం ప్రధాని విందుచేశారు. రాష్ట్రపతి ఆత్మకథ మరాఠీ, పంజాబీ ప్రజలు సాహిత్య అకాడమీ ఆయనకు బహూకరించినది. విదేశీ ప్రతినిధులుకూడ శుభాకాంక్షలు తెలిపారు.

తనకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ రాష్ట్రపతి కృతజ్ఞతలు తెలుపుతూ రేడియో లో సందేశం యిచ్చారు.

విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల నియామకం

ప్రధాని రాష్ట్రాలకు పంపిన సర్క్యులర్ గూర్చి శాసనసభలో ప్రశ్నలు

హైద్రాబాద్, డిసెం 3

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాలార్ జంగ్ మ్యూజియమ్‌ను కేంద్ర ప్రభుత్వానికి స్వాధీనం చేయనున్నదని ఈ మ్యూజియంను ఉంచుటకై భవన నిర్మాణానికి రు. 15 లక్షల విలువచేసే స్థలాన్ని ఇవ్వడానికి సాలార్ జంగ్ వారసులు అంగీకరించారని రాష్ట్ర ప్రభుత్వం మ్యూజియం భవన నిర్మాణానికి రు. 5 లక్షల మంజూరుచేసినదని రాష్ట్ర శాసనసభలో సహకార మంత్రి తెలిపారు.

మ్యూజియంయొక్క ప్రస్తుత భవనం ఏమంత మంచి స్థితిలో లేదని ఇది వచ్చే ఐదు సంవత్సరాలలోగా ఖాళీచేయాలని శ్రీ మెహదీనవాజ్ జంగ్ అన్నారు.

విద్యా మంత్రి ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు ప్రధాని నెహ్రూ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి అప్పుడప్పుడు వ్రాయబడులేఖలలోని అంశాల వెల్లడించడానికి వీలు లేదని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షుల నియామకంపై రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధాని నెహ్రూ ఒక సర్క్యులర్‌ను పంపారా అని ఒకరు ప్రశ్నించగా పైవిధంగా అన్నారు. ప్రతిపక్ష నాయకుడు పి. సుందరయ్య కేరళ ముఖ్యమంత్రి కేంద్ర హోం మంత్రికి వ్రాసిన లేఖలోని అంశాలు లోకసభ స్పీకర్ ఆ దేశంపై సభలో వెల్లడిచేశారని అదేవిధంగా రాష్ట్ర విద్యా మంత్రికి అసెంబ్లీ స్పీకర్ ప్రధాని నెహ్రూ పంపిన సర్క్యులర్‌లోని అంశాల సభకు తెలుపాలని ఆదేశించవచ్చని అన్నారు- లోకసభలో జరిగినదానితో తమకు సంబంధంలేదని ఇక్కడ ఆ పద్ధతిని అనుసరించాల్సిన అవసరంలేదని స్పీకర్ అన్నారు- అయితే కేరళ ముఖ్యమంత్రి కమ్యూనిస్టు అయినందువల్ల ఆ విధంగా వ్యవహరించారేమో అక్కడఅని అన్నారు సుందరయ్య-

ఎస్టేట్ల (రద్దు, రైత్వారీలుగా మార్పు) బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

ఎస్టేట్ భూమి అద్దె తగ్గింపు బిల్లు సెలక్టు కమిటీకి నివేదన

హైద్రాబాద్, డిసెం 3

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు మద్రాసు ఎస్టేట్లు (రద్దు, రైత్వారీలుగా మార్పు) (ఆంధ్ర ప్రదేశ్ సవరణ) బిల్లును ఆమోదించినది. ఏగ్రామాన్ని అయినా జమీందారీ, ఇనాం అని అనలు చట్టంక్రింద జారీచేసిన ప్రకటనను మార్చడానికి లేక రద్దు చేయడానికి యీ బిల్లు ప్రభుత్వానికి అధికారాన్నిస్తున్నది.

చాల గ్రామాలు సరిగా నోటిఫైకానట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చినందున యీ బిల్లు అవసరమైనదని రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు బిల్లును ప్రతిపాదిస్తూ అన్నారు ప్రభుత్వానికి సంక్రమించే అధికారం దుర్వినియోగం చేయబడదని హామీ యిచ్చారు.

శ్రీయుతులు బస్వారెడ్డి శంకరయ్య, జి ఎలమందారెడ్డి, ఎస్. కాశిరెడ్డి, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (కమ్యూ), రాజగోపాల నాయుడు లుకలాపు లక్ష్మణదాస్ (కాం), ఆర్. వి. రామకృష్ణరాజు (నేషనలిస్టు) బర్వ మణయ్య (స్వ) యీ బిల్లుపై ప్రసంగించారు.

రెండో క్లాజుపై ప్రతిపక్షం ఓటింగ్‌ను కోరగా అనుకూలంగా 83, వ్యతిరేకంగా 28 ఓట్లు రావడంతో బిల్లు ఆమోదించబడింది.

అంతకుముందు మద్రాసు ఎస్టేట్స్ భూమి (అద్దె తగ్గింపు) సవరణ బిల్లును 12 గురు సభ్యులుగల సెలక్టు కమిటీకి నివేదించాలనే రెవిన్యూ మంత్రి ప్రతిపాదనను ఆమోదించినది. ప్రధాన చట్టంలోని నోటిఫికేషన్లను మార్చడానికి, రద్దుచేయడానికి ప్రభుత్వానికి అధికారమివ్వాలని బిల్లు ఉద్దేశిస్తున్నది

సరిహద్దులో మళ్ళీ పాక్ దళాలకాల్పులు

షిల్లాంగ్, డిసెంబరు 3

తూర్పు పాకిస్తాన్ సాయుధపోలీసులు అస్సాంలోని ఇండో-పాకిస్తాన్ సరిహద్దులో భోలాచేటా ప్రాంతంవరకూ గతరాత్రి కాల్పులు జరిపినట్లు నేడు అస్సాంప్రభుత్వం ప్రకటించినది.

గతరాత్రి 10 గంటలనుండి మళ్ళీ సరిహద్దులోకొత్తగా కాల్పుల్ని ప్రారంభించిన పాక్ సైనికులచర్యకు అస్సాం ప్రభుత్వం తమ తీవ్ర ఆక్షేపణను తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వానికి తెలియజేసింది

పాకిస్తాన్ దళాలు నిన్న మధ్యాహ్నం 12 గంటలనుండి కాచార్ జిల్లా తిలగాన్ గ్రామంపై కాల్పులు జరిపింది, దీనికి నిన్ననే అస్సాం ప్రభుత్వం తమ నిరసనను తెలియజేసింది.

అస్సాంప్రభుత్వం తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వానికి ఒక టెలిగ్రాంయిస్తూ సరిహద్దులోని భారత గ్రామాలపై పాక్ పోలీసులు అక్రమంగా కాల్పులు జరిపినట్లు పేర్కొన్నది. "అక్కడి భారత రైతులు ఈ పడు భాగాపంటపండిస్తున్నారు. పరోతగువు పెట్టి పరిస్థితిని కలతపరచి ఆపంటను అపహరించాలని పాక్ జాతీయులు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నది" అని అస్సాం ప్రభుత్వం పేర్కొన్నది-

ఈలోగా సబ్‌డివిజినల్ ఆఫీసర్ల సంయుక్త దర్యాప్తును డిసెంబర్ 9 న ప్రారంభించాలని నిర్ణయించబడింది- కాల్పుల్ని వెంటనే నిలిపివేయాలని తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వం కోరబడింది.

మరి నాలుగు శాఖలలో ఉద్యోగుల తగ్గింపు

పొదుపు సంఘ సిఫార్సుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

హైద్రాబాదు, డిసెంబరు 3

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడిక్కడ సమావేశమై ప్రజారోగ్యం, వైద్య, పనిమల్ హెల్త్ బండీ, సెంట్రల్ రికార్డ్సు శాఖలలో ఉద్యోగుల్ని తగ్గించాలనే ఎకానమీ కమిటీ సిఫార్సును ఆమోదించినది. ఈ ఉద్యోగుల తగ్గింపు వలన ఏటా రు. 8 8 లక్షల పొదుపు అవుతుంది.

సెక్రటేరియట్, రెవిన్యూ బోర్డు ఉద్యోగుల తగ్గింపుకై ఎకానమీ కమిటీ లోగడ సిఫార్సు చేసింది.

హైద్రాబాద్ జిల్లా మునిసిపాలిటీల చట్టాన్ని తగు విధంగా సవరించిన తరువాత తెలంగాణలోని మునిసిపాలిటీలకు ఎన్నికలు జరపాలని మంత్రివర్గం నిర్ణయించినది.

ఇండో-టిబెట్ వాణిజ్యం

యాంటుంగ్‌లోని భారతీయ వ్యాపారస్తుల కడగండ్లగూర్చి లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

గడచిన మూడు సంవత్సరాలనుండి యాటుంగ్ ద్వారాఇండో-టిబెట్ వాణిజ్యం బాగా అభివృద్ధి చెంది యాటుంగ్‌లో చాలా భారతీయ దుకాణాలు ఏర్పడి ఉండెనని కాని గతసంవత్సరం చైనీస్ ప్రభుత్వం విధించిన కొత్త నిర్బంధాలవల్ల పెక్కు భారతీయ దుకాణాలు మూసివేయబడవలసి వచ్చినదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో వివరించారు.

ఎస్-ఎస్- దాస్, భక్తదర్శన్ తదితరులువేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ పైవిధంగా తెలిపారు— హేమ్ బారువా వేసిన మరో ప్రశ్నకు జవాబిస్తూ ప్రధాని గత సంవత్సరానికి ముందు భారత వ్యాపారస్తులను తమ దేశానికి వెండి డాలర్‌ల తీసుకొని వెళ్లడానికి చైనీస్ ప్రభుత్వం అనుమతించేదని కాని ఇప్పుడు పెక్కు ఇతర దేశాలవలె చైనాకు గూడా విదేశీ మారకపు ఇబ్బంది ఉన్నందువల్ల టిబెటునుండి వెండి డాలర్‌ల ఇతర దేశాలకు తీసుకొని వెళ్లడానికి అనుమతించడంలేదని ఇండియా సరుకులకు మారుగా టిబెటు సరుకుల కొనుక్కోవలసినదిగా భారతీయ వ్యాపారస్తులకు చైనాప్రభుత్వం ఆదేశించినదని ఈవిషయమై మనం ఆక్షేపణను తెలుపజాలమని అన్నారు-

అమ్ముటకు సిద్ధము: వేడే కొనండి.

ఆంధ్రప్రదేశ్ డైరి 1959

1	లాయర్స్	రూ 5-00	5.	జెం	రూ. 1-00
2	ప్రిమియర్	రూ. 2-25	6	స్మాల్	రూ 0-75
3.	మీడియం	రూ 1-40	7.	లిటిల్	రూ. 0-65
4.	ప్యాకెట్	రూ. 1-20	8.	ఎంగేజుమెంటుప్యాడు	రూ. 1-12

15 రోజులు జనవరి 1960 వి కూడ చేర్చబడినది.

అన్ని పుస్తకషాపులలో సేషనరీ డిపోలలో దొరుకును.

శ్రీరామా బుక్ డిపో
సికింద్రాబాదు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము
ముకరంజాహిరోడ్-హైద్రాబాద్.
స్టాల్స్‌కొరకు దరఖాస్తులు పంపుటకు రేపే ఆఖరుతేది.
సంప్రదించండి: ఎగ్జిబిషన్ కార్యాలయము ఫోన్ నెం. 45593.

జిల్లా స్థాయిపై ఇరిగేషన్ సభలు

వాని అవసరాల ప్రభుత్వం బాగా గ్రహించేలా చేస్తున్నాయని ఇరిగేషన్ మంత్రి

నల్లగొండ, డిసెం 3

ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జె-వి- నరసింగరావు ఇక్కడ నల్లగొండ జిల్లా విద్యుచ్ఛక్తి మహాసభకు అధ్యక్షత వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఇరిగేషన్ సలహా కమిటీల ఏర్పరచినదని ఆయా జిల్లాల ఇరిగేషన్ సమస్యల పరిష్కారానికి ఈ కమిటీలు ప్రజాసహకారాన్ని రాబట్టగలవని తాము ఆశిస్తున్నామని అన్నారు- జిల్లా ప్రాతిపదికపై జరిగే ఇరిగేషన్ మహాసభలవ ప్రతి జిల్లాయొక్క ఇరిగేషన్ అవసరాల ప్రభుత్వం బాగా గ్రహింపగలుగుచున్నదని ఈ మహాసభ ఇట్టి సభలలో పదకొండవదని మధ్యరకం మూసీ ప్రాజెక్టు పని త్వరలో పూర్తి కాగలదని తాము ఆశిస్తున్నామని శ్రీ నరసింగరావుగారు అన్నారు. "మూసీ ప్రాజెక్టుక్రింద 28 వందల ఎకరాలకు ఈ ఏడు నీరు ఇవ్వబడినది. వచ్చే సంవత్సరం 20 వేల ఎకరాల భూమికి నీరు లభించగలదు. మూసీపై మొత్తం ఆరు ఆనకట్టలు కట్టబడునవి. హుజూరునగరు తాలూకాకు ఉపయోగపడే వెమ్లూర్ ప్రాజెక్టు ఈ ఏడు చేపట్టబడగలదు" అని సూచించారు.

ఇరిగేషన్ మంత్రి పోచంపాడు ప్రాజెక్టును గూర్చి ప్రస్తావిస్తూ సర్వే మరియు ఎస్టిమేట్లు తయారయినవని రెండవ ప్రణాళికలో ఈ ప్రాజెక్టును చేర్చుటకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపబడగలవని అన్నారు.

మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుక్రింద వర్తమాన సంవత్సరం రు- 71 లక్షలు ఖర్చుపెట్టబడగలవు- ఇందు రు- 10.5 లక్షలు నల్లగొండ జిల్లాకై వాడబడగలవు- రు- 2 వేలవరకు కాంట్రాక్టులు ఎట్టి డిపాజిట్లు తీసుకొనకనే అయకట్టుదార్లకు ఇవ్వబడగలవు- పంచాయత్‌లకు రు- 10 వేలవరకు టెండర్లు స్వీకరించబడగలవని భారత సేవక సమాజానికి రు- 15 లక్షల వరకు కాంట్రాక్టులు ఇవ్వబడగలవు- ఇదివరకు తెలంగాణాలో 110 గ్రామాలు మరియు పట్టణాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుచున్నది. ఇంకొక 100 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుంది.

8 వ వారము.
చంద్రా ఫిలిమ్స్
సోల్వాసాల్
(వయోజనులకు మాత్రమే)
తా॥ దేవానంద్, వహీదా రహమాన్, బిపిన్‌గుప్త, ప్రభుదయాల్.
అశోక్
హైదరాబాద్.
మనోహర్
సికింద్రాబాద్.
హేమలీలా పిక్చర్స్‌విడుదల.

14 వసంయుక్త వారము
ఆర్ ఆర్. పిక్చర్సువారి
కార్తవరాయనికథ
డైరెక్షన్...రామన్న
తా: ఎన్. టి రామారావు, సావిత్రి, రమణారెడ్డి. గిరిజ, కన్నాంబ.
అలంకార్
సికింద్రాబాద్.
రీగల్
హైదరాబాద్.
ఆటల.: 6-0, 9-30గం॥
లక్ష్మి వరంగల్.
తీరంచాబ్ - కరీంనగర్.
నవాబ్ - ఖమ్మం.
తదుపరి మార్పు:-
మోహన్ - నిజామాబాద్
[కర్నాటకఫిల్మ్స్ విడుదల]
(Trupix)

డిసెంబర్ 5 వరకు
ప్రతిరోజు సా॥ 2-30 గంటలకు ప్రత్యేక మ్యాటిని.
మిస్సమ్మ
తా: ఎస్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు.
ప్రభాత్
హైదరాబాద్.

విళంబి సం॥ కార్తిక శుద్ధ నవమి రా 6-11 పూట రా 9 47 వరకు
ఉ శేష 7-49 వరకు
తె వ 4-47 మొ: 6-8 వరకు
(శాలివాహన శకము: 13-9-1881)
1958 డిసెంబర్ 4 గురువారము.

క్రొత్తదారి

"భూదాన, గ్రామదానోద్యమ కార్యకర్తలమైన మనపై చాల భారమున్నది. స్వరాజ్యానంతరం ఒక మహాప్రవాహం ప్రభుత్వానికి అభిముఖమై పోతున్నది. అట్లుగాక ఇంకోవైపుకు మనం పోదలచినాము. మనవంటి వారిని పిచ్చివారిక్రిందలోకం జమకట్టవచ్చును ఎదా వీరి దొక క్రొత్తదారి అనే భావంతో మన మార్గాన్ని ఆదరించవచ్చును".

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 32860

1958 డిసెంబర్ 4
గురువారము

ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల ఫ్యాక్టరీ

చాలకాలమునుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎరువుల ఫ్యాక్టరీ యొక్క ఆవశ్యకత తక్షణ అవసరముగా కనుపించుచున్నది. ఈ ఫ్యాక్టరీ స్థాపనవిషయమై ఇప్పటి వరకు కొన్ని ప్రయత్నాలు జరిగినప్పటికిని అవి ఫలించలేదు. కేంద్ర ప్రభుత్వము యీ విషయములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తగిన న్యాయము కలుగ జేయలేదని భావించ బడుచున్నది. నిజానికి కేంద్రప్రభుత్వము స్థాపించదలచిన ఎరువుల ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్‌లోనే యేర్పడవలసి యుండెను. కాని యే కారణమువలన నైనేమి, అది యట్లు జరుగలేదు. ఆ ఫ్యాక్టరీ మరొక ప్రాంతానికి కెటాయించ బడినది.

ఈమధ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు చేసిన ఒక ప్రకటనలో రాష్ట్రప్రభుత్వము ఒక ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించుటకొరకు నిర్ణయించినదని తెలియజేయ బడినది. ఈ ఫ్యాక్టరీ సాధ్యమైనంత తొందరగా యేర్పాటు కావలసిన అవసరము కలదు. ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటనలోని కొన్ని సంగతులు గమనించదగి యున్నవి. ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించినచో, ఒక మూడు సంవత్సరాల కాలమున అది లాభసాటి పరిశ్రమగా రూపొందగలదని యీ సందర్భమున ముఖ్యమంత్రిగారు తెలిపియున్నారు. రెండవది, యీ ఫ్యాక్టరీస్థాపనకు కావలసిన పెట్టుబడి మొత్తములో రాష్ట్రప్రభుత్వము కొంతభాగము భరించగలదనియు, ప్రజలనుండి షేర్లరూపకముగా కడమ మొత్తము సేకరించ గలదనియు యీ ప్రకటనలో తెలియ జేయబడినది. ఈ ప్రయత్నాలు సత్వరముగా ప్రారంభింపబడి, ఇందుకు అవసరమైన వ్యవస్థ నిర్మాణం చేయబడి, పని చురుకుగా జరుగవలెనని కోరుచున్నాము. ఈ ఫ్యాక్టరీ నిర్వహణకు కావలసిన యంత్రసామగ్రి మరియు విదేశ నాణెములను సంపాదించుటలో కేంద్రప్రభుత్వము సర్వవిధాల సహకరించగలదని కూడ ఆశించుచున్నాము.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయవృత్తి ప్రధానముగా గల రాష్ట్రము. అందుచేత ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించినచో ప్రజల నుండి షేర్ల రూపకముగాను మరియు ఇతర విధాలుగాను సంపూర్ణ సహకారము లభించగలదని నిస్సందేహముగా చెప్పవచ్చును. రాష్ట్ర ప్రభుత్వము తమ కర్తవ్యనిర్వహణకు వెంటనే పూనుకొనవలసి యుండును.

ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించుటకు తగిన ప్రదేశముకూడ నిర్ణయించవలసిన అవసరము కలదు. ముఖ్యమంత్రిగారు తమ ప్రకటనలో, యీ ఫ్యాక్టరీ నిర్మాణము విజయవాడ వద్దగాని, కొత్తగూడెము వద్దగాని జరుగగలదని తెలిపి యున్నారు. ఈ ఫ్యాక్టరీస్థాపనకు కొత్తగూడెము అనుకూలమైన ప్రదేశమని మొదటి నుండియును భావింపబడుచున్నది. అందుచేత కొత్తగూడెములో యీ ఫ్యాక్టరీని స్థాపించుట సర్వవిధాల సమంజసముగానుండ గలదని మేము సూచించుచున్నాము ఈ ఫ్యాక్టరీ స్థాపనకు ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామిక వేత్తలు, వర్తకులు, సంపన్నులైన రైతులు సహకరించి, ఇందుకు కావలసిన డబ్బును షేర్ల రూపకముగా యీ యగలరని ఆశించుచున్నాము. కావున యీ విషయమై తగు ప్రయత్నాలు వెంటనే ప్రారంభము కావలెనని కోరుచున్నాము.

.....

అఖిలభారత చేనేత మండలి పునర్నిర్మాణం

న్యూఢిల్లీ. డిసెం 3

ఇండియా ప్రభుత్వం అఖిల భారత చేనేత మండలిని పునర్నిర్మించింది జవుళి కమిషనరు దీనికి అధ్యక్షుడు. అధ్యక్షుడుగాక మండలిలో 47మంది సభ్యులుంటారు. వీరి ఉద్యోగ కాలపరిమితి 2 ఏళ్ళు.

చేనేత పరిశ్రమను అభివృద్ధి చేసే విషయమై ప్రభుత్వానికి సలహాయివ్వడానికి అఖిల భారత చేనేత మండలి ప్రథమముగా 1952 అక్టోబరులో స్థాపించబడినది-

తాపుసిలో గ్రామ సేవకుల శిక్షణ శిబిరం

హైదరాబాద్, డిసెంబర్ 3

ఆదిలాబాద్ కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకులోని తామసి గ్రామంలో ఈ మధ్య గ్రామసేవక వ్యవసాయ నిపుణుల శిక్షణ శిబిరం నిర్వహించబడింది. సుమారు 50 మంది గ్రామ సేవకులు హాజరై చర్చలలో పాల్గొన్నారు.

జిల్లా వ్యవసాయశాఖాధికారి జియానులాబిద్దీన్ శిబిర ప్రారంభోత్సవం చేశారు. స్థానిక అభ్యుదయ రైతు ప్రముఖ శ్రీ రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రారంభోత్సవప్రసంగంలో వ్యవసాయాధికారి శిబిరమును పూర్తిగా ఉపయోగించుకొని ప్రయోజనం పొందవలసిందని శిక్షితులను ఉద్బోధించారు. అనంతరం శ్రీ ఆరిఫ్‌ఖాన్ ఎం-ఎల్-సి- ప్రసంగిస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనవలసిందని అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. తిరిగి తమ గ్రామాలకు వెళ్ళినప్పుడు ప్రజలలో శ్రమదానంపట్ల ఆసక్తి కలిగించవలసిందని ఆయన సూచించారు. ఆదిలాబాద్ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ ప్రణాళిక శాఖలో బ్లాకులో జరిగే వివిధ కార్యక్రమాలను వివరీకరించి ప్రజల సహకారానికి విజ్ఞప్తి చేశారు.

గ్రామంలో కాల్వలు త్రవ్వి, అధికారులు, శిక్షితులు శ్రమదానం చేశారు. కంపోస్టు గుంటలు, వరదకట్టలు, జపాను పరిసాగు, నవీన వ్యవసాయ విధానం ప్రత్యక్ష ప్రదర్శనాలు వ్యవసాయ విస్తరణోద్యమశాఖాధికారి ఆధ్వర్యాన జరిగినవి. సాయంకాలం సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

భారత్ సేవక్ సమాజ్ ఖమ్మం జిల్లా

నిర్మాణ కార్యక్రమం

ఖమ్మం, డిసెం 3

1958 నవంబరు 25 26,57 తేదీల్లో సమాజ్ జిల్లా కన్వీనర్ పి- వెంకట రమణయ్య, పి- యజ్ఞనారాయణ రావు-సమాజ్ ఇంజనీర్, ఎం-కన్నన్ గారు, కృష్ణమూర్తి వోవర్‌సీర్ పి-డబ్ల్యు-డి-గారు కలిసి మైనర్ ఇరిగేషన్ పనులు, ఈ క్రింది గ్రామాల చెర్వుల మరమ్మతులు, ఎస్టిమేటులు, పరిశీలించు నిమిత్తము పర్యటనలో మంచుగొండ గ్రామంలో పశేలుకుంట, బూడిదమ్మకుంట, కోయచల్క, రేగుల చెల్క గ్రామంలో, ముత్యాలమ్మ చెర్వు, అముదాలచెర్వు, కొండారెడ్డి చెర్వు, ముక్కుడికుంట, చానవాయిగూడెం, ముత్యాలమ్మ చెర్వు. మల్లెమడుగు చెర్వు, పోలేపల్లి, గంగిరెడ్డికుంట, పుదిళ్ళపల్లి గ్రామం చెర్వులు చూచి ఆయాగ్రామాల రైతులను, వ్యవసాయ కూలీలను సమీకరించి మాట్లాడగా వారంతా అమిత ఉత్సాహముతో ముందుకు వచ్చి, భారత్ సేవక్ సమాజ్ ఇచ్చే నిర్మాణ కార్యక్రమాలలో మేమంతా పూర్తిగా సహకరించుతాము అంటూ జనవరి 1959 నాటినుండి మరమ్మతు పనులు ఆరంభించగలమని వాగ్దానము చేసినారు. పి-డబ్ల్యు-డి- ఇంజినీర్ విఠల్ రావు, శేషాచారి అసిస్టెంటు ఇంజినీర్‌గార్లు యీ కార్యక్రమాలలో పూర్తిగా సహకరించుతామని వాగ్దానములు చేసినారు.

గోవధ బిల్లుపై సెలక్టుకమిటి రిపోర్టు

త్వరలో సిద్ధమయ్యేలా తాము చూడగలమని మంత్రి సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, డిసెం 3

గోవధ నిషేధానికై గల ప్రజాందోళనను బట్టి ముసాయిదా బిల్లునిబంధనల పరిశీలిస్తున్న సెలక్టు కమిటి త్వరలోనే తన కార్యక్రమాన్ని ముగించేలా చూడవలసినదిగా స్పీకర్ ఎ. కాశేశ్వరరావు గారు మంత్రి డి. సంజీవయ్యను కోరారు.

శ్రీ డి. సంజీవయ్య గోవధనిషేధ బిల్లుపై అసెంబ్లీ వేసిన సెలక్టుకమిటి చైర్‌మన్. వార్తా పత్రికలలో ప్రకటనలు సభలుసమావేశాలద్వారావ్యక్తం చేయబడుచున్న ప్రజాందోళనను అభిప్రాయాన్ని గ్రహించడం ప్రజాస్వామిక ప్రభుత్వవిధిఅయిఉన్నదని స్పీకర్ కాశేశ్వరరావుగారు అభిప్రాయ పడినారు.

ఈబిల్లుకు అనుకూలంగా ప్రజాభిప్రాయం ఎంతగలదో తెలుసుకొనదలుస్తున్నామని సంజీవయ్యఅనగాదానిపై స్పీకర్ ప్రజలు గోవధ నిషేధాన్ని తీవ్రంగానే కోరుతున్నారనిప్రభుత్వం దీనినిగ్రహించాలని అన్నారు. తాము ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ సందర్భంగా చేయబడేతీర్మానాలు నిరర్థకతీర్మానాల లెక్కలోనికి తీసుకోమని అన్నారు. అందువల్లనే పండిత్ రామచంద్రదేవ్ తిరిగి నిరర్థకతీర్మానము పూనుకొనడంపై స్వతంత్ర సభ్యుడు బసవమాణయ్య తేలదులేక స్వల్ప వ్యవధి ప్రశ్నకు తాము అంగీకరించలేదని వివరించారు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మసెలక్టు కమిటి తన పనిని త్వరగా ముగించాలని కోరారు.

మంత్రి సంజీవయ్య ప్రభుత్వం ఎవరి భావాలపుంకు లొంగబోదని దేశప్రయోజనాల దృష్ట్యా సముచితమైన చర్యలు తీసుకొనగలదని గోవధ నిషేధానికై ప్రజాభిప్రాయం ఎంత సానుకూలంగాఉన్నదో గ్రహింపదలుస్తున్నామన్నారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శాసనసభ సభ్యులు 101 మంది గోవధనిషేధానికై శాసనాన్ని కోరుతూ ముఖ్యమంత్రికి సమర్పింపబడిన మెమోరాండంపై సంతకాలు చేశారని భారత రాజ్యాంగం గూడా గోవధ నిషేధానికి వ్యతిరేకం కాదని ఇతర బిల్లులపై వేయబడిన సెలక్టు సెలక్టు కమిటీలు తమ రిపోర్టు ఎప్పుడో అందించగా ఈ సెలక్టు కమిటి మాత్రం తన పనిని ఇంకా ముగించలేదని అన్నారు

ప్రస్తుత శాసనసభ సమావేశంలోనే సెలక్టు కమిటి తన రిపోర్టు తయారు చేసేలా తాము చూడగలమని మంత్రి సంజీవయ్య సమాధానమిచ్చారు.

కేరళ, బొంబాయి ప్రభుత్వాలచే మూసివేయబడిన మిల్లుల నిర్వహణ

లోకసభలో ప్రశ్నలకు సతీశ్ చంద్రి సమాధానం

కొత్తఢిల్లీ. డిసెం 3

మూసివేయబడిన రెండు పత్తి టెక్స్‌టైల్స్ మిల్లులను కేరళ, బొంబాయి ప్రభుత్వాలు కాలువపై తీసుకొని నడుపుచున్నాయని నేడు లోకసభలో వాణిజ్య పరిశ్రమల డిప్యూటీ మంత్రి సతీశ్ చంద్రి తెలిపారు.

ఎస్. ఎమ్. బెర్జీ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సతీశ్ చంద్రి ఇదివేరుగా రాష్ట్ర ప్రభుత్వాలు ముందు ఇంకెన్ని మిల్లులు తీసుకొనగలవో చెప్పలేమన్నారు

భారత ప్రభుత్వం మూసివేయబడిన ఏ మిలును తీసుకొనుట లేదని యు- పి- ప్రభుత్వం ఒకమిల్లును తీసుకొనదలుస్తున్నటుల వార్తలు అందినవని అదయినా అధికారిక సమాచారం కాదని తెలిపారు వీరు.

నల్లగొండ జిల్లా చింతపల్లి బ్లాక్

గ్రామ సహాయక శిక్షణశిబిరము

నల్లగొండ, డిసెం 3

చింతపల్లిబ్లాక్ ఆధ్వర్యాన 24నుండి 28 నవంబర్ 58 వరకు పోలేపల్లి గ్రామమందు గ్రామ సహాయక శిక్షణ శిబిరము నడుపబడెను. శిక్షణార్థమై 48మంది సహాయకులు హాజరై శిక్షణ పొందిరి. శిబిర ప్రారంభోత్సవము స్థానిక గ్రామపెద్ద అయిన శ్రీశీలము అల్వాల్ రెడ్డిగారిచే జరుపబడెను.

ప్రథమమున శ్రీ టి.ఆర్. రెడ్డి, యస్. ఇ.ట గారు గ్రామసహాయకులను అహ్వానిస్తూ సాముదాయక అభివృద్ధి ప్రణాళికను గురించి మరియు గ్రామ సహాయకుల శిక్షణ ఆవశ్యకతను గురించి మాట్లాడిరి. పశుపోషణ మరియు వ్యవసాయమును గురించి శ్రీయుతులు సయ్యదుగౌసు ఇ. ఓ ఎ. పౌచ్ మరియు రఘుపతిరావు ఎ ఎ. దేవరకొండగార్లు వివరముగా సంభాషించిరి. అభ్యుదయ కర్షకుడైన శ్రీ శీలము గోవిందరెడ్డి సహాయకులనుద్దేశిస్తూ పురాతన పద్ధతులను వీడి, ఆధునిక పద్ధతులలో వ్యవసాయము చేయుటకు విజ్ఞప్తి చేసిరి.

ప్రతిరోజు సినిమా ప్రదర్శనములు జరిపింపబడెను ముఖ్యముగా జపాను వరిసాగు, కంపోస్టు చేయుపద్ధతి, మేలురకపు విత్తనాలు, సమగ్ర ఆహారము, మేలురకపు పశువులు మొదలగునవి ప్రదర్శించబడెను. శిక్షణ శిబిరము సమాప్తి అగునపుడు శ్రీ యస్. ఆర్. చిత్రపు బి.డి.ఓ సహాయకుల నుద్దేశిస్తూ వారు శిబిరమందు చేర్చిన విషయములను ప్రత్యక్షముగా ఉపయోగించుటయే కాక తనతోటి రైతులకు కూడ బోధించి "సహాయక్" అను పేరు సార్థకము చేసుకొనవలెనని నుడివిరి.

శ్రీయుతులు అఫ్జల్ ఘని మరియు నారాయణ రెడ్డి గ్రామసేవకులుశిక్షణ శిబిర నిర్వహణకు తోడ్పడినందులకు మిక్కిలి అభివందనీయులు. చివరకు శ్రీశీలము అల్వాల్ రెడ్డిగారు శిక్షణ శిబిరమునకు తగు సహాయము చేసినందుకు అభివందనీయులు. శ్రీ యస్. ఇ.ట.గారి కృతజ్ఞతాభివందనములతో శిబిరము ముగింపబడెను.

పాకిస్తాన్ రాజ్యాంగ రచన

మరోదేశాన్ని తాము కాపీచేయబోమని ప్రెసిడెంట్ ఆయూబ్ ఖాన్

లాహోర్, డిసెంబరు 3

పాకిస్తాన్ అధ్యక్షులు జనరల్ ఆయూబ్ ఖాన్ ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పాకిస్తాన్ మరోదేశపు రాజ్యాంగాన్ని నకలు చేయబోదని తన ఆర్థిక సాంఘిక అవసరాల దృష్ట్యా స్వంత రాజ్యాంగాన్ని రూపొందించుకొనగలదని వివరించారు.

రాజ్యాంగ నిర్మాణంకన్నా ముఖ్యమైన జాతీయ సమస్యల పరిష్కరించుకొన్నతర్వాత పాకిస్తాన్ రాజ్యాంగ నిర్మాణ కార్యక్రమానికి తలపడగలదన్నారు. పాకిస్తాన్‌కు ప్రెసిడెన్షియల్ ఫారమ్ ప్రభుత్వం తగునని తాము భావిస్తున్నామన్నారు వ్యక్తిగతంగా.

కడమ్‌డామ్ క్రింద చేలకు నీటిసరఫరా

40 శాతం పంట చేతికి రావచ్చునని ఇరిగేషన్ మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 3

కడమ్ కాలువక్రింద ఆదిలాబాదు జిల్లాలో ఆయకట్టుదారులకు నీరు సరఫరా చేయడంలో పక్షపాతం చూపబడుతున్నదని చేయబడిన ఆరోపణం ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖమంత్రి జె-వి- నరసింగరావుగారు ఖండించారు.

అసెంబ్లీలోని సోషలిస్టు గ్రూపు నాయకుడు పి- నరసింగరావు తాను మరియు బి- శ్రీరామమూర్తి కలసి ప్రతిపాదించిన తీర్మానంపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇరిగేషన్ మంత్రి కడమ్‌డామ్‌కు గండ్లు అధిక వర్షాలవల్ల పడినాయని అంటున్నా స్థానిక ప్రజలలో ఈడామ్ నిర్మాణంలో లెక్కలోపాలు జరిగాయన్న అభిప్రాయం గలదని అన్నారు. ఈడామ్ క్రింద లభిస్తున్న నీరు పంపకంలో పక్షపాతం చూపబడుతున్నదని ఆయకట్టుదారులు అందరికి సమంగా నీరు పంపకం చేయబడటం లేదని ఆరోపించారు.

వీరి ప్రతిపాదనకు సమాధానమిస్తూ ఇరిగేషన్ మంత్రి ఈ ఆరోపణలో సత్యం లేదని అన్నారు. రెండువేల ఎకరాలవరకు ఈ ప్రాజెక్టు క్రింద రెండవ పంటకు నీరు సరఫరా చేయ స్పెషల్ చీఫ్ ఇంజినీర్ అవకాశాల పరిశీలిస్తున్నారన్నారు ప్రాజెక్టుకు గండ్లుపడే సమయానికి దీనిక్రింద 8587ఎకరాలలో పంట ఉండెను. ఇందు నలుబది శాతము పంట అనగా రు 750 వేల విలువ చేయగల 15 వందల టన్నుల వరి చేతికి రాగలదని తాము భావిస్తున్నామన్నారు.

ఇండియా కాఫీహౌస్‌ల మూసివేత

775 మంది నిరుద్యోగులలో 380 మందికి ఉద్యోగ కల్పన

కొత్తఢిల్లీ, డిసెంబర్ 3

ఇండియా కాఫీహౌస్‌ల మూసివేత వల్ల చాలామంది నిరుద్యోగులయినారని వీరిలో అధిక సంఖ్యాకులు ఇతర ఉద్యోగాలలోనికి తీసుకోబడినారని వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి సతీశ్ చంద్ర నేడు లోక్‌సభలో తెలిపారు.

ఈ సందర్భంగా వేయబడిన ప్రశ్నలకు జవాబిస్తూ కాఫీహౌస్‌ల మూసివేతవల్ల 775 మందికి ఉద్యోగాలు పోగా ఇందు మూడువందలమంది సహకార కాఫీహౌస్‌లందు తీసుకొనబడినారని ఈ సంఘాలను ఆ ఉద్యోగులే స్వయం కృషితో ప్రారంభించారని వివరించారు సతీశ్ చంద్ర. దాదాపు 80 మందికి ప్రభుత్వ హోటళ్ళలో పని కల్పింపబడినది.

నాగపూర్ కాంగ్రెస్ మహాసభలు

ఆహ్వాన సంఘ కార్యవర్గ సభ్యుల పేర్ల ప్రకటన

నాగపూర్, డిసెం 3

1959 జనవరిలో ఇక్కడ జరుగనున్న కాంగ్రెస్ 63 వ మహాసభ ఆహ్వాన సంఘ అధ్యక్షులు గోపికాఖాయ్ కన్నమేవార్ గతరాత్రి ఆహ్వానసంఘ కార్యవర్గ సభ్యుల పేర్ల ప్రకటించారు.

నవంబర్ 29 న ఇక్కడ ఆహ్వాన సంఘ తొలి సమావేశం జరిగినప్పుడు బొంబాయి ముఖ్యమంత్రి వై. బి. చ్యవన్‌తో సంప్రదించి కార్యవర్గాన్ని నిర్మించుటకు కన్నమేవారుకు అధికారమిచ్చినది.

ఈ కార్యనిర్వాహక వర్గంలో బొంబాయి ముఖ్యమంత్రి వై. బి. చ్యవన్ కాక కోశాధికారి మనోహర్ భాయ్‌పటేల్ ఉపాధ్యక్షులు ప్రతాప సింగ్ రావు భోంస్లే రికాబ్‌చంద్ శర్మ ప్రధాన కార్యదర్శి మదన్‌గోపాల్ అగర్వాల్ (నాగపూర్ మేయర్) నలుగురు కార్యదర్శులు భావేరావు సెంధే బాపూరావు జంగిల్‌వార్ పి ఎస్. భోడే వామన్‌రావు గవాండే ఉన్నారు.

మిగతా 28మంది కార్యవర్గ సభ్యులలో బొంబాయి. గుజరాత్, మహారాష్ట్ర. మరట్వాడా, విదర్భ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు విదర్భ ప్రాంతం నుండిగల ఐదుగురు రాష్ట్ర మంత్రులు ఇంకొక 16 గురు ఉన్నారు.

విద్యుచ్ఛక్తి సప్లయి

హైదరాబాద్, డిసెం 3

కర్నూలుజిల్లా ఆదోని తాలూకాలోని ఆదోని స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్‌కు రాయలసీమ నిష్టం నుండి మొత్తం 7,86,520 ల ఖర్చుతో విద్యుచ్ఛక్తి సప్లయి ఏర్పాటుచేసే పథకాన్ని ప్రభుత్వం ఆమోదించింది.

సాలార్‌జంగ్ మ్యూజియం

రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించుటకు ఎస్టేట్ వారసుల అంగీకారం

హైదరాబాద్, డిసెంబర్ 3

సాలార్‌జంగ్ ఎస్టేటు వారసులంతా సాలార్‌జంగ్ మ్యూజియమును లైబ్రరీని రికింగ్ రూమ్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి స్వాధీనం చేయుటకు అంగీకరించారు- సహకార మంత్రి నవాబ్ మెహదీనవాజ్ జంగ్ జె. ఆనందరావు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రశాసనసభలో నేడు ఈ అంశాన్ని తెలియచేశారు- ప్రభుత్వం ఈ మ్యూజియమ్‌ను తీసుకొనడానికి అంగీకరించినదన్నారు-

తా॥ మిర్యాలగూడెం టాకా యెన్నికలు

కాంగ్రెసు అభ్యర్థుల గెలుపు

మిర్యాలగూడెం. డిసెం 3

తేది 16-11 58న మిర్యాలగూడెం టాకా మేనేజింగ్ కమిటీ సభ్యుల మరియు కార్యదర్శి ఎన్నికలు కాంగ్రెసు మరియు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులమధ్య తీవ్రమైనపోటీతో జరిగినవి- బహిరంగ వోటింగ్ పద్ధతి ప్రకారం కాంగ్రెసు అభ్యర్థులైన శ్రీ ఏ- రాఘవరెడ్డిగారు, మహబూబ్ అలి అడ్వొకేట్‌గారు, వి-మాధవరెడ్డిగారు వరుసగా రెండు స్థానాలకు పోటీచేసిన చల్లా సీతారాంరెడ్డి మరియు శ్రీలింగారెడ్డిగార్లను 200 వోట్ల మెజారిటీతో ఓడించినారు.

కమ్యూనిస్టు అభ్యర్థులు తా॥ కా॥ ఎన్నికల నియమావళి 30 సెక్షన్ ప్రకారము రహస్య పద్ధతిన ఎన్నికలు జరగవలెనని, రహస్య పద్ధతిన జరిగినచో విజయము తమదేనని ఆశించినారు.

సభ్యులు కాంగ్రెసుసంస్థ నియమించిన అభ్యర్థులను గెలిపించి కమ్యూనిస్టుపార్టీకి మిర్యాలగూడెం తాలూకాలో స్థానములేదని ఋజువు పరచినారు.

.....

ఆహార ధాన్యాల వ్యాపారంప్రభుత్వం నిర్వహించే ప్రతిపాదన

పరిశీలనకు ఢిల్లీలో వాణిజ్య వర్గాల సభ

హైదరాబాద్, డిసెం 3

ఆహార ధాన్యాలలో ప్రముఖ వ్యాపారస్తుడగు టోకర్ సి ఎల్. కపాడియా ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్‌కు ఢిల్లీలో డిసెంబర్ 8 నుండి జరిగే సభకు ప్రాతినిధ్యం వహింపగలరు. ఈసభలో ప్రభుత్వం ఆహార ధాన్యాల వ్యాపారాన్ని తీసుకొనే ప్రతిపాదన చర్చింపబడుతుంది. అఖిలభారత ప్రాతిపదికపై జరిగే ఈసభ అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వానికి నివేదింపబడుతవి.

సంస్కృతి అంటే కేవలం నృత్యం, సంగీతం కాదు

పొరుగువారితో సరిగా మనగలుగడాన్ని నేర్చుకోవాలని శ్రీ ప్రకాశ

నవసరి, డిసెంబర్ 3

ఎస్. డి గరుడ కాలేజి హాస్టల్ గ్రౌండులో మహాత్మాగాంధీ ఓపెన్ ఎయిర్ థియేటర్‌కు బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ ప్రారంభోత్సవంచేస్తూ విద్యయొక్క ఆశయం విజ్ఞాన సముపార్జన సంస్కృతిని అభివృద్ధిపరచుకొనడం మాత్రమే కాక జీవికను సంపాదించుకొనడమై ఉన్నదన్నారు సంస్కృతి అంటే కేవలం సంగీత నృత్యాలు కాదని పొరుగువారితో వారి భావాలకు నొప్పికలుగకుండా సరిగా వ్యవహరించడం నేర్చుకోవడమని వ్యాఖ్యానించారు

అధ్యాపకులు విద్యార్థులమధ్య సంబంధాలు తక్కువ అయిపోవడం విద్యార్థులను ఎన్నికల ఉద్యమాలలో వినియోగించుకొనడం నేడు విశ్వవిద్యాలయాలలో ప్రతిబింబితమవుతున్న క్రమశిక్షణా రాహిత్యానికి కారణం కావచ్చునని అభిప్రాయపడినారు గవర్నర్.

నూతన సాంకేతికయుగం ఇస్తున్న ఛాలెంజి

భారతదేశం సమర్థంగా ఎదుర్కొనాలని ప్రొఫెసర్ థాకర్ ఉద్బోధ

అణ్ణామలై నగర్ [మద్రాస్]. డిసెంబరు 3.

నూతన సాంకేతిక యుగం ఇస్తున్న ఛాలెంజిని విద్యావిషయకంగా తగు విజ్ఞతతో సమన్వయ భావంతో మనం ఎదుర్కొనాల్సి ఉన్నదని కేంద్ర శాస్త్రీయ పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రాంగ కార్యదర్శి ప్రొఫెసర్ ఎమ్. జి. థాకర్ పేర్కొన్నారు.

అణ్ణామలై విశ్వవిద్యాలయ స్నాతక ప్రసంగంలో వీరు నేడు మనకు కాన్పిస్తున్న మార్పు సాధారణమయినది కాదని మానవాళి నూతన సాంకేతిక యుగంలో ప్రవేశిస్తున్నదని ఈ యుగం అపరిమితమైన అణుశక్తిని రోదసిని జయించడానికై చేస్తున్న ప్రయత్నంతో కూడుకొని ఉన్నదని శ్రీ థాకర్ వివరించారు. మనం ఈ సాంకేతిక పరివర్తనమునకు అనుగుణంగా తయారు కావాల్సి ఉన్నది- ఈ అభివృద్ధికర పరిణామాలు ఇస్తున్న ఛాలెంజిని ఎదుర్కొనాలి సమర్థంగా- మనకు ఈ ప్రయత్నం ఒక సాహసవంతమయిన కృషి

భారతదేశం సాంఘికంగాపరివర్తన చెందుతున్నదని దేశం స్వాతంత్ర్యం పొందినప్పటినుండి ముఖ్యంగా అందరికి అభివృద్ధి అవకాశాలు విస్తృతంగా లభిస్తున్నాయని ఇందువల్ల విద్యా సంస్థలపై

జమ్మి వారి "లివర్ క్యూర్"

పసిబిడ్డల లివర్ & స్లీన్ వ్యాధులకు

ప్రతి నెల కార్యక్రమము

మా ఖాతాదారుల సౌలభ్యము, లాభము కొరకు మా డాక్టరు ఈక్రింద తెలుపబడిన ప్రదేశములలో వాటి ఎదుట నమోదు చేయబడిన వేళల యందు సంప్రదింపులకు దొరుకగలరు.

గమనిక: ప్రతి ప్రదేశమందు సంప్రదించవలసిన వేళలు } ఉ॥ 9-0 గం॥ నుండి 11-0గం॥వరకు సా॥ 3- గం॥ నుండి 5 గం॥ వరకు

స్థలము.	తేది.	అడ్రసులు
నెల్లూరు	6 9-0 గం॥ నుండి, 11-0 గం॥ వరకు	అజంతా కేఫ్, ట్రంక్ రోడ్.
సికింద్రాబాదు.	8 ,,	తాజ్ మహల్ హోటల్ సరోజినీదేవి రోడ్.
హైదరాబాదు.	9 ,,	తాజ్ మహల్ హోటల్ కింగ్ కోఠిరోడ్.
తెనాలి.	12 ,,	కన్యకాపరమేశ్వరీ సత్రము.
గుంటూరు.	14 ,,	మెసర్స్: మెడికల్ స్టోర్స్, కొత్తపేట.
మచిలీపట్నము.	16 ,,	మెసర్స్: ఆనంద్ ఫార్మసి, కెమిస్ట్సు, మెయిన్ రోడ్.
రాజమండ్రి.	19 ,,	మెసర్స్: ఈశ్వర్ దాస్ అండ్ కో అండుకంపెని ఏజంట్లు 3/101. ఇన్నీస్ పేట.
భీమవరం.	20 ,,	మెసర్స్: ప్రసాద్ సన్స్ అండ్ కో, కెమిస్ట్సు.
జంషడ్ పూర్.	15 తేది ఉ॥ 9-0 నుండి 11-0 గం॥ సా॥ 4-0 నుండి 6-0 గం॥	సిటీమిస్ట్సు సకోహి.
ఖరగ్ పూర్.	4 వ తేది ఉదయం, సాయంత్రం.	మెసర్స్: యునైటెడ్ మెడికల్ స్టోర్స్ కెమిస్ట్సుఅండ్ డ్రగ్గిస్ట్సు, యన్. టి. ఇ. 155, రైల్వే మార్కెట్.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

బ్రాంచీలు:

గుండా కృష్ణమూర్తి బిల్డింగ్, 17/329, నాగేశ్వరరావు పంతులురోడ్ P.O. గాంధినగర్, విజయవాడ-2.

ఓరుగంటి వారివీధి విజయనగరం సిటి.

192/1, హారిసన్ రోడ్, కలకత్తా.

విలువగల వివిధ రకముల వస్తువుల తప్పక దర్శించండి,

మూసాబిల్డింగ్ ఆబిడ్ రోడ్ నందు

1958 డిసెంబర్ 7 వ తేదీ ఆదివారము

బ్రహ్మాండమైన వేలంజరుపబడును

హైదరాబాదు నవాబులచే సంపాదించబడిన అత్యుత్తమ వస్తువులుకూడా వేలంలో గలవు.

పూర్వపువైవాహికాలపాత్రలు, కంచు విగ్రహములు, ఇంగ్లీష్ క్రాకరి, అందమైన డిన్నర్ సెట్లు, 75, 12 మరియు 6. వ్యక్తులకు వనికివచ్చు టీ మరియు కాఫీ సెట్లు, ఇంగ్లీష్ కింగ్స్ పాటర్న్ కట్లరి, గ్లాస్ వేర్, ఇ. పి. వేర్, వర్షియన్, ఇంగ్లీషు తివాచీలు, చాండలీరులు, పెయింటింగులు, ఎలక్ట్రిక్ షేబుల్స్ మరియు పెడస్ట్రియల్ ఫ్యాన్స్, అలమరాలు, డ్రాయర్లు చూడముచ్చటగొల్పు వివిధ రకముల అలంకరణ వస్తువులు మరియు భోజన, నివాస, కార్యాలయములకు పనికి వచ్చు కొయ్య మరియు స్టీల్ ఫర్నిచర్.

వస్తువుల డిసెంబర్ 5, 6 తేదీలలో తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్సు,

ఆక్షనీర్స్

బ్రాంచి మూసాబిల్డింగ్,

ఆబిడ్ రోడ్, హైదరాబాద్. ఫోన్: 4849

కిర్లోస్కర్

(1888 లో పారంభించినది)

యంత్రపు చెరుకు గానుగలు

కర్షకులు, రక్షణ బద్దులో అతి త్వరలో అత్యధికంగా చెరుకు రసమును తీయుటకు కిర్లోస్కర్ చెరుకు గానుగనే ఎన్నుకొండుడు. రోల్లు, గేర్లు, బేరింగులు, మొదలైనట్టి ముఖ్యభాగము లన్నియు, సంవత్సరాల కొండీ నిరాటంకంగా పనిచేయునట్లు ఎన్నికైన ఉక్కు, పోత ఇనుము, ఫిరంగి లోహములతో తయారు చేయుబడినవి. ఎడ్లచేత లాగబడునట్టి గానుగలు కూడ నిర్మింపబడినవి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్ (సౌత్. సతారా జిల్లా)

ఆంధ్రప్రదేశ్ రాజధానిలో డిపో సేల్స్ ఆఫీసు:

మెసర్స్: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

4-5, దుర్గాభవన్, 111, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

అద్భుతమయిన 8 వ సంయుక్త వారము

సంగీతా వారి ఇంటి గుట్టు

తారాగణం:- సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి,

దిల్ షాద్ హైదరాబాద్. మార్కండేయ- వరంగల్.

ప్యారడైజ్ సికింద్రాబాద్. హనుమాన్- రాయచూర్.

(Trupix) భ్రమియా విడుదల.

విజయవంతమైన 6 వ సంయుక్త వారము

బాసుచిత్ర మందిర్ వారి

* సవేర *

తా॥ అశోక్ కుమార్, మీనాకుమారి, బిపిన్ గుప్త.

రాయల్ హైదరాబాద్. రేపటి నుండి:

లిబర్టి హైదరాబాద్. చిత్రా - సికింద్రాబాదు.

(Trupix) శ్రీసినీ కార్పొరేషన్ రిలీజ్.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శుక్రవారం, డిశంబర్ 5

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6.35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని 7-00 హైదరాబాద్ బి వలె, 7-45 హిం-వా, 8-30 సూరదాస్ భాగ్ మీరాకేభజన్, 8-45వ్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ బి వలె, 1-00 శ్రీ సంసార్ [హిందీ], 1-30 పాండురంగ వరాలు: సితార్, 1-50 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ), 2-50 కానూన్ వార్తలు: నిలయ విద్వాంసుడు, 3-00 హైదరాబాద్ బి వలె 4-15 వాతావరణ సూచన, వ్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైదరాబాద్ బి వలె 6-15 "సబ్ రస్" ఉర్దూ సాహిత్య సంచిక, 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 గాంధీ చర్చ (ఉర్దూ), 7-30 హైదరాబాద్ బి వలె, 9-15 ఉ-వా, 9.30 హైదరాబాద్ బి వలె, 9-50 మహమూద్ బేగ్: చాద్రా, 10-00 పాండురంగ వరాలు: సితార్, 10-30వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42 02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తె-వా, 7-15 బ చెల్లాయి: వీణ, 7-40 గాంధీచర్చ [విజయవాడను డిరిలే], 8.00 అం-వా, 8-15 హైదరాబాద్ ఎ వలె, 8-45 వ్రసార సమాప్తి.

30 86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 లలిత్ సంగీత్ [ఎ-భ], 1-00 బ, చెల్లాయి: వీణ, 1-30 హైదరాబాద్ ఎ వలె, 1-50 తె-వా, 2-00 వాద్యసంగీతము [భ], 2-20 ఉపద్రష్ట కృష్ణమూర్తి, 2-50 హైదరాబాద్ ఎ వలె, 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండి రిలే), 3-30 విరామసంగీతము, 3-45ఉన్నత పాఠశాల విద్యార్థులకు, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వింజమూరి వరదరాజ అయ్యంగార్, పి. కుప్పుస్వామి. వయొలిన్, వి. ఎస్-లక్ష్మీనారాయణ్: మృదంగం, 9-00 అం-వా, 9-15వన్నీటిపువ్వులు నాటిక [విజయవాడనుండి రిలే], 9-30లలిత్ సంగీత్, 9-50 హైదరాబాద్ ఎ వలె, 10-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 వ్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 బ. చెల్లాయి: వీణ [హైదరాబాద్ నుండి రిలే], 7-40 గాంధీచర్చ- గాంధీజీ జీవిత గాథలు భజన్, 8-00 అం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 లలితసంగీతం(ఎ భ), 1-30 ఎమ్ ఎల్. వసంతకుమారి [భ]. 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, వ్రసార సమాప్తి.

సా॥ 3-00 మాధ్యమిక పాఠశాలలకు. 3-30 శిష్టువ్రభాకరకృష్ణమూర్తి శాస్త్రి, 3-45 ఉన్నతపాఠశాల విద్యార్థులకు [హైదరాబాద్ నుండి రిలే]. 4-15 వ్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వింజమూరి వరదరాజ అయ్యంగార్ [హైదరాబాద్ నుండి రిలే], 9-00 అం-వా, 9-15 వన్నీటిపువ్వులు నాటిక రచన: "లత", 9-30 లలితసంగీతము పున్నమరాజు సీత, అవసరాల సత్యవతి, 9-50 శిష్టు ప్రభాకరకృష్ణమూర్తి శాస్త్రి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కలప పరిశ్రమపై ప్రపంచ కార్మికసంస్థ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

జెనీవాలో 1958 డిసెంబర్ 8వ తేదీనుంచి 19వ తేదీవరకూ జరుగుతున్న ప్రపంచ కార్మికసంస్థ తాలూకు కలప పరిశ్రమ ప్రాంతీయ సాంకేతిక సమావేశానికి వెళ్ళే భారతీయ ప్రతినిధివర్గంలో యీ క్రింది సభ్యులున్నారని కేంద్ర కార్మిక, ఉద్యోగ వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

డాక్టర్ యన్. టి. మిరానీ, లేబర్ అటాషే, కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా జెనీవా [ప్రభుత్వ ప్రతినిధి] శ్రీ యన్. యన్. బోస్, కలకత్తా, [యజమానుల ప్రతినిధి] శ్రీ భగవత్ దయాళ్ శర్మ, జనరల్ సెక్రటరీ, లేబర్ కాన్సిల్, యమునా నగర్ [కార్మికుల ప్రతినిధి].

తూర్పుగోదావరిజిల్లా జనసంఘ మహాసభలు

రాజమండ్రి, డిసెంబర్ 3

గత నెల 30వ తేదీ మధ్యాహ్నం రాజమండ్రి పట్టణ జనసంఘ కార్యాలయంలో శ్రీ జూపూడి యజ్ఞనారాయణగారి అధ్యక్షతన తూర్పుగోదావరిజిల్లా జనసంఘ సభ్య సమావేశము జరిగినది. దీనికై ప్రత్యేకంగా ఆహ్వానింపబడ్డ శ్రీ యజ్ఞనారాయణ, శ్రీ కొల్లిమర్ల వెంకటేశ్వర్లుగార్ల నిర్ధరను ఉదయం రాజమండ్రి స్టేషన్ లో పట్టణ జనసంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ వెత్సానాగరాజు, శ్రీ సి- కృష్ణమూర్తి గారి, కూర్మాల రాములుగార్లు స్వాగతం చెప్పి కార్యాలయానికి తీసుకొని వచ్చిరి. రాజమండ్రి, కొత్తపేట, అమలాపురం, మురమండ, అనపర్తి, పెద్దాపురం, కాకినాడ, తుని మొదలగు వివిధ మండల సమితులనుంచి పెక్కుమంది ప్రతినిధులు వచ్చారు. మధ్యాహ్నం సమావేశంలో నూతన కార్యవర్గసభ్యుల ఎన్నికజరిగింది. డిసెంబరు ఆఖరు వారంలో జెగుళూరు అఖిలభారత జనసంఘ సప్తమ వార్షిక మహాజన సభలకు జిల్లాఅంతటినుండి అత్యధిక సంఖ్యలో ప్రతినిధుల్ని తీసుకు వెళ్ళడానికి కృషి చేయాలని తీర్మానించబడింది

సాయంత్రం 4 గంటలకు జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గంగా యీక్రిందివారు తిరిగి ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులు: శ్రీ అవసరాల రామారావు అడ్వొకేటు రాజమండ్రి, ఉపాధ్యక్షులు: యీదర కొండలరావు మురమండ, కార్యదర్శి: వేలూరి వెంకట్రామయ్య, రాజమండ్రి సంయుక్త కార్యదర్శి శ్రీ భమిడిపాటి వెంకటరత్నం అడ్వొకేటు అమలాపురం, ప్రచార కార్యదర్శి: కొమ్మిరెడ్డి సత్యనారాయణమూర్తి కాకినాడ - తదనంతరం వచ్చేరువత్సరంలో జరుపబడవలసిన జనసంఘ కార్యాభివృద్ధిని గూర్చి నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ సంగ్రహంగా ఉపన్యసించారు. సా॥ 5-45 గంటలకు ప్రశ్నానందఘాట్ లో శ్రీ అవసరాల రామారావుగారి అధ్యక్షతన ప్రబ్రహ్మాండమైన బహిరంగసభ జరిగెను. సభలో శ్రీ వెత్సానాగరాజు (రాజమండ్రి నగర జనసంఘ అధ్యక్షులు), శ్రీ కొల్లిమర్ల వెంకటేశ్వర్లు జనసంఘ ఆశయాదర్శాలను గూర్చి వివరించిరి. శ్రీ వెంకటేశ్వర్లుగారు కాంగ్రెసు ప్రభుత్వ వైదేశిక విధానాన్ని సోదాహరణముగా విమర్శిస్తూ తద్వారా మనదేశప్రజలు ఎట్టి యిక్కట్లుకు లోనుకావలసి వచ్చినది. భారతప్రతిష్ఠ ఏ విధముగా అవమానింపబడుతున్నది పేర్కొనిరి. దీనికంతకు కారణము అగ్రనాయకులు ప్రభుత్వాధినేతలలోను నిర్దుష్టమైన జాతీయ దృక్పథము లోపించడమే అంటూ, కనుకనే భారతీయ జనసంఘం తానుతీసుకొన్న ప్రతి కార్యక్రమమునకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రాతిపదికగా గ్రహించినదని వక్కాణించారు. వివిధ రాజకీయపక్షాల విధానాలకు విభిన్నంగా ఉంటూనూతనముగా స్థాపితమైనప్పటికీ తన విశిష్ట ఆశయాలతో నానాటికి దేశవ్యాప్తముగా అభివృద్ధి పొందుచున్న జనసంఘ ప్రగతిని సత్వరమే గుర్తించి దానికి తమ అమూల్య సహకారాన్నిచ్చి పెంపొందించవలసినదిగా శ్రీ వెంకటేశ్వర్లుగారు అభ్యర్థించారు.

శ్రీ జూపూడి యజ్ఞనారాయణగారు ప్రత్యేకముగా జనసంఘ ఆర్థిక విధానాన్ని గురించి సుదీర్ఘమైన ఉపన్యాసాన్ని ఇలాగ యిచ్చారు: "కాంగ్రెసు సంస్థ అవతరించిననాడు దానికి ఆర్థిక విధానమంటూ ఏదీలేదు దాన్ని ఒక రాజకీయపక్షం అనడంకంటేఅనాటి స్వాతంత్ర్యోద్యమము అంటే బాగుంటుంది కాని జనసంఘము పుట్టిననాడే నిర్దుష్టమైన ఆర్థిక ప్రణాళికను ప్రకటించింది. నాటినుండి నేటి వరకు అది అమలు పరచడానికి నిరంతర కృషి సాగిస్తోంది. విదేశాలను అనుకరించటమే ప్రధాన ఆశయముగా పెట్టుకొన్న కాంగ్రెసు నూరింట తొంబది పాళ్ళు ప్రజలువ్యవసాయముపైఆధారపడి యున్న మనదేశానికి ట్రాక్టర్లను తదితర యంత్రాలను భారీయెత్తున దిగుమతి చేసుకుంటూంది. దీనివల్ల వేలాది ప్రజలు నిరుద్యోగులవడం మాట అటుంచి, భూసారముకూడా తగ్గిపోతుందని పరిశోధనలు ఋజువు చేశాయి. ఒకమూల గోవధనిషేధ చట్టమువంటి శాసనములను చేయక పశుసంపద విషయమై శ్రద్ధవహించక, మరొకవంక విపరీతంగా కృత్రిమ ఎరువులను ఉత్పత్తిచేస్తూ అనారోగ్యాన్ని అభివృద్ధి చెస్తున్నారు జనసంఘం దీనిని ఖండిస్తోంది ప్రొత్తబీళ్ళ సాగుబడికి తప్ప ట్రాక్టర్లను ఉపయోగించరాదని, ఇక్కడ నా బాగు నీయక గోవధమును నిషేధించి పశుపోషణను చేయవలసిందిగా మేము వాదిస్తున్నాము

పారిశ్రామిక రంగములో కూడా యంత్ర ప్రయోగాన్ని భారీపరిశ్రమలలో తప్ప ప్రభుత్వము ఇతర ప్రాంతములు జరుపకూడదని, వికేంద్రీకరణ విధానాన్ని అనుసరించాలని జనసంఘం చెబుతుంది. కాంగ్రెసు పెడరలు పద్ధతిని అమలు జరిపింది మేము యూనిటరీ ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

కార్మిక సమస్యల పరిష్కారములలో కూడా జనసంఘము ఆదర్శమార్గాన్ని అవలంబించింది. దానివల్ల ఇటీవల అనేక చోట్ల మేము యాజమాన్యానికి వ్యతిరేకముగా జరుగనున్న సమ్మెల బెడదను తగ్గించగలిగేము. అనివార్యమైన పరిస్థితులలో తప్ప సమ్మెవంటి ఆయుధాలను ప్రయోగించకూడదు తద్వారా ఉత్పత్తి దెబ్బతింటుంది. మీరు కోరిన ఉత్పత్తి చేయిస్తాము. కార్మికుల విషయమై సానుభూతితో చూడుమని మా కోరిక" అన్నారు.

శ్రీ వెత్సానాగరాజుగారి వందన సమర్పణముతో సభ జయప్రదముగ ముగిసినది

అనకాపల్లిలో గోప్రాణమి ఉత్సవం

అనకాపల్లి, డిసెంబరు 3

స్థానిక శ్రీ రాష్ట్రీయ స్వయంసేవక సంఘం, శ్రీ సుజన సమాజముల సంయుక్త ఆధ్వర్యమున శ్రీ లింగమూర్తి హాలులో గోహత్యా నిరోధసమితి సభ్యులు సమావేశమై గోపాష్టమీ ఉత్సవ నిర్వాహకసమితిని ఏర్పరచారు. కార్యకర్తలు చుట్టుప్రక్కల గ్రామాలకు వెళ్లి శ్రీ ప్రభుత్వంవారు తక్షణం గోహత్యను నిషేధించుటను గూర్చి ప్రజల అభిమతాన్ని తీసుకున్నారు. "గోమహిష హత్యానిషేధ బిల్లు"ను బలమైన చట్టముగా రూపొందించవలసినదిగా కోరుతూ గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, శాసన సభాపతి శ్రీ ఎ. కాశేశ్వరరావుగార్లకు తమతమ అభిప్రాయములతో ఉత్తరములు వ్రాయవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేయడమైనది. గోపాష్టమీ దినాన ఉదయం శ్రీ కన్యకాపరమేశ్వరీ మందిరంలో గోపూజ చేయడమయినది. మధ్యాహ్నమున యిచ్చటకు వచ్చిన శ్రీ ముఖ్యమంత్రిగారికి సహకార శాఖా మాత్యులు, సెలెక్టు కమిటీ చైర్మన్ శ్రీ డి. సంజీవయ్యగారికి "గోమహిష హత్యా నిషేధ శాసనం" ఎందుకు అవసరమో నివేదిస్తూ ఒక మెమోరాండం అందచేయ్యడమయినది. ఈ విషయంలో యిప్పటికే తనకు చాలాఉత్తరాలు, మెమోరాండములు అందాయనిఅంటూ తప్పక యీ విషయంలో శ్రద్ధ వహిస్తానని ముఖ్యమంత్రిగారి సందర్భంలో అన్నారు. గోమహిష తత్సంతతి హత్యను నిరోధిస్తేనే తప్ప దేశం పురోగమించలేదని, ప్రజల భవిష్యత్తును ఉజ్జ్వల మొనర్చేందుకుగాను, గోమాతపూజ పోషణ సరిగా జరగాలని, రాజ్యాంగంలోని 48వ సూత్రాన్ను సారం శ్రీ సుప్రీమ్ కోర్టు వారిచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకొని శాసనానికి పూనుకోవాలని ప్రార్థిస్తూ వ్రాసిన వినతిపత్రాన్ని అనకాపల్లి శ్రీ సుజన సమాజం తరపున సదరు సమాజకార్యదర్శి శ్రీ బ్రహ్మచారి పీలా రామకృష్ణగారు తమ వినతిపత్రంలో మద్రాసు బంతుపక్షిబలి నిషేధచట్టం చాలా లోపభూయిష్ఠంగా నుండుటచే యింకను అనేక జాతరలలో బలులు జరుగుచునే యున్నవని, గాన అన్నిమతముల పండుగులలోను, ఉర్సులలోను దేవీ - దేవతా ధర్మంపేరిట ఎచ్చటనయినను బలులు జరుగకుండా యుండేటట్లు సరిగా సవరణచేసి సదరుచట్టాన్ని యావదాంధ్ర ప్రదేశ్ కు వర్తింప జేయాలనిన్నీ, గ్రామాలనుండివచ్చి చదువుకొనే పిల్లలకు ఒకపూట ఉచిత భోజన వసతిని ఏర్పాటుచేసి, విద్యార్థాయిని పెంపొందించాలని కూడా బ్రహ్మచారిగారు కోరారు.

శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో గీతాపారాయణ, గోపూజయున్ను చేయబడ్డాయి. సాయంత్రం 6 గంటలకు శ్రీ పువ్వల పెదవెంకటరమణయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడెను. హాలుఅంతా జనంతో క్రిక్కిరిసి పోయినది. రైవ ప్రార్థన అయ్యాక "గోమాత"గూర్చి తాము వ్రాసిన చక్కని పద్యాలను శ్రీ వేదుల వెంకటశాస్త్రిగారు చదివారు. "కరుణశ్రీ". "జాషువాలు" వ్రాసిన పద్యాలను శ్రీ చుక్కా అక్కారావు (సహాయ కార్యదర్శి, శ్రీ సుజనసమాజము)గారు చక్కగా చదివి శ్రోతలను ఆనందాన్ధోళోనుంచివేశారు. అధ్యక్షులవారు తమ తొలిపలుకులో పరమపూజనీయ గోమాత ప్రాముఖ్యమును ఉగ్గడిస్తూ ప్రసంగించారు. అనంతరం డా॥ శ్రీ జి॥ వి॥ ఎల్॥ నరసింహం, శివప్రసాద్ [విశాఖపట్టణం], జి॥ వి॥ రమణయ్య బాబు, ఎ. వి- రమణగార్లు గోమాహాత్మ్యమును గూర్చి విపులంగా వివరిస్తూ ఉపన్యసించారు.

సమితి సహాయ కార్యదర్శి పీలా రామకృష్ణ [కార్యదర్శి శ్రీ సుజన సమాజము]గారు తీర్మానములు ప్రతిపాదించగా సభికులు సానందముతో తమ స్వీకృతిని వెల్లడిచేశారు.

సమితి కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీనరసింహారావుగారి వందన సమర్పణతో సభ జయప్రదముగ ముగిసినది

ఖమ్మంప్రజల రైల్వే అవసరాలు

సెంట్రల్ రైల్వేజనరల్ మేనేజర్ కు మెమోరాండం సమర్పణ

ఖమ్మం, డిసెంబర్ 3

సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ఖమ్మంమెట్టు రాక సందర్భమునపట్టణ కాంగ్రెస్ సమితి ప్రతినిధివర్గమువారు ఒక మెమోరాండమును సమర్పించినారు. ప్రతినిధివర్గ సభ్యులు: 1 రాయపుడి లక్ష్మీనర్సయ్యగారు (అధ్యక్షులు) 2 కె. చంద్రశేఖరం గుప్త అడ్వొకేటు [పట్టణకాంగ్రెస్ సమితిఎడ్వొయిజర్] 3 బి. ఎస్. రాజలింగంగారు, 4 సి హెచ్. పాపారావుగారు, 5 సి హెచ్. లక్ష్మీనారాయణగారు. కార్యవర్గసభ్యులు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ట్రాఫిక్ చాలాఅధికముగా ఉన్నందున ఇంకా ఎక్కువ రైళ్లను ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యములు కలుగ చేయవలసినదిగా ఈ మెమోరాండములో కోరనైనది.

ఖమ్మం పట్టణము జిల్లా ప్రధాన కార్యస్థానమే కాక ముఖ్య వ్యాపార కేంద్రం మరియు చారిత్రక ప్రదేశం కూడ ఈజిల్లాతాలూకాలైన ఇల్లెందు (సింగరేణి కాలరీసు)కు ఒకే రయిలు యుండుటవలన ప్రయాణము చేయుటకు ప్రజలు, వ్యాపారస్తులు మరియు ప్రభుత్వాధికారులు చాలా ఇబ్బందికి లోనవుతూ యున్నారు. ప్రజల ఇబ్బందులనుగుర్తెరిగి రెండవ రైలునుఏర్పాటు చేయవలసినదిగా కోరనయినది.

ఖమ్మంమెట్టు స్టేషన్ నుండి ప్రతిబంధికి చాలా అధికసంఖ్యలో ప్రయాణీకులు ప్రయాణం చేస్తూయుంటారు. కాని ప్లాటుఫారంమీద షెడ్డులేనందున వేసవికాలములో ఎండలవలన, వర్షాకాలములో వర్షములవలన మరియు చలికాలములో చలిగాలివలన బాధపడుచున్నారు. కావున ప్లాటుఫారంపై షెడ్డు నిర్మించుటకు తగుఏర్పాట్లు వెంటనే చేయవలసినదిగా కోరనయినది

స్టేషన్ లో ప్రయాణీకులకు త్రాగుటకు మంచినీటి ఏర్పాట్లు చాలాఅసంతృప్తికరముగాయుండుటవలన చాలా బాధపడుచున్నారు. కనుక స్టేషన్ లో 24గంటలు చల్లనినీరు అందుబాటులో యుండుటకై ఒక రిఫ్రిజిరేటర్ ను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ ఒకవేళ అది సాధ్యముకానిచో మంచినీరు ఎల్లప్పుడు లభించుటకు నీళ్ళ ట్యాంకు యొక్క అవసరమును తెలుపుతూ కోరనయినది.

స్టేషన్ కు దక్షిణ భాగమున ఉన్న రైల్వేగేటు మరియు లూప్ లైను పట్టణమునకు మధ్యభాగమున ఉన్నందున గూడ్సు రైళ్లు షెంటింగు చేసేటప్పుడు గేట్లు గంటలతరబడి మూయుటవలన ప్రజలకు చాలా అసౌకర్యముగా యున్నది. కావున లూప్ లైనునుస్టేషనుకు ఉత్తర భాగమున విస్తృతపరచి గూడ్సులండ్ల షెంటింగ్ గూడ ఉత్తర భాగముననే జరిగే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ దక్షిణభాగమున పోలీస్ స్టేషన్ వద్దజంక్షన్ బ్రిడ్జినిర్మించవలసినదిగా కోరుతూ, రైల్వేగేట్లకు ప్రక్కననుండి పాదచారులు వెళ్లుటకు ప్రక్కన చిన్న గేట్లను ఏర్పాటు చేయవలసినదిగా కోరనైనది.

రైళ్ళలో కొంతమంది ప్రయాణీకులు టిక్కట్లులేకుండా ప్రయాణము చేస్తూతమ ఇష్టానుసారముగా గొలుసులాగి బండిని ఆపివేయుచున్నారు- మరియు గంగినేని స్టేషన్ నుండి వంటచెరుకు మోపులు వంకల కొలది ప్రతిరోజు విజయవాడ స్టేషన్ కు టిక్కట్లు లేకుండానే తీసుకవెళ్ళుతూ ప్రయాణీకులకు చాలా అసౌకర్యములు కలుగచేయుచున్నారు- మరియు రైళ్ళలో విచ్చలగాండ్రు అంటు వ్యాధిగస్తులు విచ్చలవిడిగా సంచరించటమువలన ప్రయాణీకులకు అట్టివ్యాధుల సోకే ప్రమాదము యున్నందున అట్టి వాండ్లను నిరోధించుటకు తగు ఏర్పాటు చేయవలసినదిగా కోరనైనది- స్టేషన్ లో టెలిఫోను సౌకర్యము లేనందున ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుచున్నది- కావున వెంటనే టెలిఫోను ఏర్పాటు చేయవలసినదిగా కోరనైనది- మేము పైన ఉదాహరించిన విషయములపై సమగ్రముగా ఆలోచించి మేము కోరిన సౌకర్యములన్నిటిని చేకూర్చి ప్రజలఇబ్బందులను తీర్చవలసినదిగా కోరనైనది

నేటి రాత్రి నేటి రాత్రి

ఇంపైనసంగీతము, హృదయవిదారకమైన ఘట్టములతోనిండి శ్రీ భక్తి, త్యాగములచూపు అత్యుత్తమ చిత్రము.



తా॥ సావిత్రి, శివాజీగణేశన్, జెమినీగణేశన్, తంగవేలు, బాలయ్య, నాగయ్య, మాలతి,

దర్శకత్వం: భీమ్‌సింగ్. నిర్మాత: కె చౌదరి.

దీపక్ హైదరాబాద్. ఆటలు: 5-45, 9-30 గం॥

& రాజేశ్వర్ సికింద్రాబాద్. ఆటలు: 6-15, 9-39 గం॥

మరియు

రాజరాజేశ్వరి - వరంగల్- రమేష్ టాకీస్ - నిజామాబాద్. ప్రభాత్ టాకీస్ - ఖమ్మంమెట్. రాధాకృష్ణ టాకీస్ - మహబూబ్ నగర్;

నవయుగ విడుదల.

(Trupix)

నేటిరాత్రి నేటిరాత్రి

జలరుహా వారి

రాజనందిని

తా॥ అంజలి, ఎన్. టి. రామారావు, రేలంగి, గుమ్మడి, గిరిజ.

కమల్ హైదరాబాదు

నేడు: 6-0, 9-30 గం॥

నేటి రాత్రి నేటి రాత్రి

మినర్వా పిక్చర్స్

సారంగధర

తా॥ భానుమతి, ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి.

రహత్ మహల్ హైదరాబాదు

(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్స్ పిక్చర్ విడుదల

12 వ మహత్తర సంయుక్త వారము

భార్య, భర్త, వారి పసిబాలుని యొక్క విచిత్రమైన గాథ.

అనుపమాచిత్రి వారి "తలాఖ్"

తారాగణం:- రాజేంద్రకుమార్, కామినీకాదమ్, రాధాకృష్ణన్, బాలనటుడు: అశ్విని.

దర్శకుడు: మహేష్ కౌషల్. సంగీతం: సి. రామ్‌చంద్ర

ప్యాలెస్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్.

(Trupix) ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

రేపే 3.30 గం॥ నుండి అద్భుతమైన విడుదల.

సాహసోపేతమైన ఉత్తమ చారిత్రాత్మక చిత్రము

ముల్కరాజ్ భక్రి సమర్పించు

'రాజసింహాసన్'

నటబృందము: అమిత, మహిపాల్, చంద్రశేఖర్, కామెు, సుందర్, రామ్ మోహన్, కేసరి (సాధనఖ్యాతి)

నిర్మాత, జనక్‌కుమార్. దర్శకత్వం: సుందర్‌కుమార్.

సంగీతం: చిత్రగుప్త.

కమల్ & లిబర్టి హైదరాబాద్. ??? సికింద్రాబాద్.

(Cima) అమర్ పిక్చర్స్ విడుదల.

ది హిందూస్తాన్ ఐడియల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్.

రిజిస్టర్డ్ కార్యాలయం: 4-3-377, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

1956 కంపెనీల చట్టపు 412 సెక్షను ప్రకారము నోటీసు జారీ చేయనైనది.

పైకంపెనీలో ప్రస్తుతము జనరల్ మేనేజరుగావున్నట్టి శ్రీ ఎస్. రామాచారి గారిని, అధిక వేతనముపై అనగా నెలకు రు. 2,300 లను, సంవత్సరమునకు రు. 100/- యింక్రిమెంటుతో నెల వేతనము రు. 3,000 లకు మించకుండా వుండునట్లును మరియు నెలకు రు 250/- వినోదపు భత్యము రు. 150/- కన్‌వేయన్స్ అలవెన్సు, ఇదివరకు వలెనే అదే నిబంధనలపై ప్రాయిడెంట్ ఫండు మరియు గ్రాట్యూయిటి మరియు ఇతర సౌకర్యాల వలెనే, కొనసు సౌకర్యములతో 1-1-59 నుండి మరియొక 5 సంవత్సరముల కొఱకు నియమించుటకు గాను కంపెనీ వారు భారత ప్రభుత్వ అనుమతి కొఱకు దరఖాస్తు పంపనున్నారని ఇందుమూలముగా నోటీసు ఇవ్వనైనది.

1-12-1958 సి. రామనాథబాబు, మేనేజింగ్ డైరెక్టర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యాశాఖ

వృత్తివిద్యా శిక్షణపథకం- 1959 ఫిబ్రవరి- ప్రవేశము

వృత్తి విద్యా శిక్షణ పథకముక్రింద దిగువ పేర్కొన్న పారిశ్రామిక శిక్షణ సంస్థలు, కేంద్రాలలో వివిధ సాంకేతిక వృత్తి విద్యా శిక్షణ పొందుటకు అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఆంధ్రప్రాంతం

పారిశ్రామిక శిక్షణ సంస్థ, కాకినాడ

1. మెకానిక్- మోటారు-, 2. మెకానిక్- ఇన్‌స్ట్రుమెంట్-, 3 మెకానిక్- రేడియో-, 4. ఎలెక్ట్రీషియన్స్, 5. డ్రాఫ్టుమెన్- సివిల్-, 6. వెల్డర్స్, 7. టర్నర్స్, 8 జనరల్ మెకానిక్స్- ఫిట్టర్స్-, 9 వడ్రంగులు.

పారిశ్రామిక శిక్షణకేంద్రం, ఉయ్యూరు

1. ఎలెక్ట్రీషియన్- సివిల్-, 2. ఎలెక్ట్రీషియన్స్, 3. వడ్రంగులు, 4. ఫిట్టర్స్, 5. మోటారు మెకానిక్స్, టర్నర్స్, 7. వెల్డర్స్-గ్యాసు, ఎలెక్ట్రిక్.

పారిశ్రామిక శిక్షణసంస్థ- అనంతపురం

1. ఎలెక్ట్రీషియన్లు, 2. కమ్మరులు, 3. మెషినిస్టులు, 4 ఫిట్టర్లు, 5 మోటార్ మెకానిక్కులు, 6. టర్నర్లు, 7. వెల్డర్లు-గ్యాస్, ఎలెక్ట్రిక్, 8. మోల్డర్లు.

పారిశ్రామిక శిక్షణ సంస్థ- నెల్లూరు

1 ఎలెక్ట్రీషియన్స్, 2 ఫిట్టర్స్. 3 డ్రాఫ్టుమెన్,-సివిల్- 4 టర్నర్స్, 5. వడ్రంగులు, 6. వెల్డర్స్, 7. మెషినిస్టు.

పారిశ్రామిక శిక్షణసంస్థ-విశాఖపట్టణం

1. మెషినిస్టు, 2 వెల్డర్స్, 3. మౌల్డర్స్, 4. లైన్‌మెన్, & వైర్‌మెన్ 5. టర్నర్స్, 6 ఫిట్టర్స్, 7.వడ్రంగులు, 8 ప్లంబర్స్, 9.పాట్రిన్ మేకర్స్, 10. షీట్ మెటల్ వర్కర్స్.

తెలంగాణా ప్రాంతం

పారిశ్రామిక శిక్షణసంస్థ- హైదరాబాద్

1. ఎలెక్ట్రీషియన్స్, 2. మోటారు మెకానిక్స్, 3. ఫిట్టర్స్, 4. టర్నర్స్, 5. మౌల్డర్స్, 6. మెషినిస్టు, 7. వెల్డర్స్-గ్యాస్, అండ్ ఎలెక్ట్రిక్-, 8. షీట్ మెటల్ వర్కర్సు.

పారిశ్రామిక శిక్షణసంస్థ- నిజామాబాద్

1. డ్రాఫ్టుమెన్-సివిల్, 2. డ్రాఫ్టుమెన్-మెకానికల్, 3 ఫిట్టర్సు, 4. మెషినిస్టు, 5. టర్నర్స్, 6. ఎలెక్ట్రీషియన్స్.

పారిశ్రామిక శిక్షణసంస్థ- వరంగల్

1. డ్రాఫ్టుమెన్-సివిల్, 2. సర్వేయర్స్, 3. వడ్రంగులు, 4. టర్నర్స్, 5 కమ్మరులు, 6. ఫిట్టర్స్, 7. మౌల్డర్స్.

2 వివిధ వృత్తివిద్యలలో శిక్షణ కాలపరిమితి రెండేండ్లు. దీనిలో 6 నెలలపాటు ఫ్యాక్టరీలలో వర్క్‌షాపు పరిస్థితుల్లో యంత్రాలవల్ల నిర్బంధ శిక్షణ చేరివుంటుంది. ఈ శిక్షణపొందు అభ్యర్థులు సాధారణంగా 16-25 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండవలెను. షెడ్యూలు కులాలు, జాతుల అభ్యర్థుల గరిష్ఠ వయఃపరిమితి 28 సంవత్సరాలు. సివిల్, మెకానికల్ డ్రాఫ్టుమెన్, ఎలక్ట్రీషియన్లు, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, రేడియో మెకానిక్, శిక్షణకువచ్చు అభ్యర్థులు కనీసం యస్. యస్. యల్. సి లేక హెచ్. యస్. సి లేక మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలెను. మిగిలిన శిక్షణ తరగతులకు దరఖాస్తుచేయు అభ్యర్థులు, యస్. యస్ యల్. సి. హెచ్. యస్. సి. లేక మెట్రిక్ స్థాయికి రెండు సంవత్సరాల దిగువ తరగతి స్థాయివరకు చదివియుండవలెను' అభ్యర్థులు యితర విధాల అర్హులైనయెడల గరిష్ఠ వయఃపరిమితి, విద్యాయోగ్యతల నిబంధనలు సడలించు అవకాశము కలదు. స్త్రీలు, పురుషులు శిక్షణ పొందవచ్చు.

3 శిక్షణ ఉచితము. శిక్షితులలో సుమారు 3 వ వంతు మందికి నెలకు రూ. 25 ల వంతున ఉపకార వేతనములు యిస్తారు. యిందులో 12 వ్వర శాతం షెడ్యూలుకులాల అభ్యర్థులకూ, 5 శాతం షెడ్యూలు జాతుల అభ్యర్థులకు త్రికేయకంగా కేటాయిస్తారు.

4. నిర్ణీత దరఖాస్తుఫారములు ఆయా శిక్షణసంస్థల ప్రిన్సిపాల్స్‌వద్ద లభించగలవు. 15 న పై. పోస్టుబిళ్ళలంటించి, సొంత చిరునామాగల కవరును జతపరచి దరఖాస్తుచేసి యీ ఫారములు తెప్పించుకొనవచ్చును. శిక్షణ సంస్థలలో ప్రవేశముకోరు అభ్యర్థులు తమ దరఖాస్తులను నేరుగా ప్రిన్సిపాల్సుకు పంపుకోవలెను వరంగల్లుపారిశ్రామిక శిక్షణసంస్థ, విషయములో దరఖాస్తుఫారములు ప్రిన్సిపాల్, వరంగల్, పారిశ్రామిక శిక్షణ సంస్థ కేరాఫ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ వద్ద లభించగలవు. దరఖాస్తులను కూడా అయనే స్వీకరిస్తారు.

5. వయస్సు విద్యాయోగ్యతలకు సంబంధించిన ఋజువు పత్రాలు, యింటర్వ్యూసమయంలో చూపాలి. యింటర్వ్యూ తేదీ వివరాలు ఆయా సంస్థల ప్రిన్సిపాల్స్‌ద్వారా అభ్యర్థులకు నేరుగా అందుతవి. ప్రిన్సిపాల్సుకు దరఖాస్తులు చేరవలసిన తుదిగడువు 30-12-58.

6 యింటర్వ్యూకు పిలువవచ్చిన అభ్యర్థులు తమ సొంత ఖర్చులతో హాజరుకావాలి.

ఆంధ్ర ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ
డైరెక్టరు, హైద్రాబాదు.

మారకద్రవ్యాన్ని అధికంగాఆర్జించుకోవాలి

"గాట్" సంస్థ 13 వ సమావేశంలో శ్రీ ఎల్. కె. ఝా ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

"ఇతర దేశాలతో పెద్ద ఎత్తున వ్యాపారం చేసి, విదేశమారకద్రవ్యాన్ని యితోధికంగాఆర్జించుకోవడానికి వెనుకబడిన దేశాలకు అవకాశం కల్పించాలి" అని వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా తెనీవాలో "గాట్" సంస్థ 13 వ సమావేశంలో ఉపసంహారోపన్యాసంచేస్తూ ఉద్ఘాటించారు.

వారుఇంకా ఇలా తెలిపారు:-

సంపన్న దేశాలు ఇటీవల వెనుకబడిన దేశాలకు సాంకేతికంగాను ఆర్థికంగాను ఎంతో తోడ్పడ్డాయి. ఇది ఇలా ఉండగా వెనుకబడిన దేశాలు ఇతరదేశాలతో పెద్దఎత్తున వ్యాపారం చేసి, ఇతోధికంగా విదేశమారకద్రవ్యాన్ని ఆర్జించుకుని దిగుమతులకు కావలసిన డబ్బును సమకూర్చుకోడానికి అవకాశాలు కల్పించాలి. వెనుకబడిన దేశాలలోని ప్రజల ఆర్థికాభివృద్ధి జీవన ప్రమాణము దీనిపైనే ఆధారపడి ఉంటుంది

అమెరికా చేసిన ప్రతిపాదనలు ఆధారంగా,టారిఫ్‌లనుగురించిత్వరలో మళ్ళీ రాయబారాలు జరుగగలవనీ, తత్ఫలితంగా అంతర్జాతీయ వాణిజ్యం అభివృద్ధి చెందగలదని, ఆశిస్తున్నాము యూరోపీయ ఆర్థికసంస్థస్థాపన మొదలయిన పరిణామాలకు అనుగుణంగా తగు సర్దుబాట్లు చేసుకోడానికి అవకాశం లభించగలదని ఆశిస్తున్నాము-

ఈకార్యక్రమం జయప్రదం కావాలంటే అది ముఖ్యంగా ప్రపంచ వ్యాపార రంగంలో ప్రముఖ స్థానము ఆక్రమిస్తున్న రాజ్యాలపై ఆధారపడి ఉంటుంది.

స్విట్జర్లాండు సభ్యత్వాన్ని గురించిన రాయబారాలపై యీసమావేశంలో మనకు ఒక నివేదిక అందింది. మనము చేసిన తీర్మానాన్ని అనుసరించి ఆదేశం కూడా యికనుంచి మన కార్యక్రమంలో పాల్గొంటుంది. కాంబోడియా కూడా మనతో సంబంధం కల్పించుకుంది. ఆదేశం త్వరలో సంపూర్ణసభ్యత్వం వహించగలదని ఆశిస్తున్నాము. మన కృషితో యింకా సన్నిహితమైన సంబంధం ఏర్పాటు చేసుకోవాలని యుగోస్లావియా కోరింది. ఈవిషయం పరిశీలించడానికి మనం ఒకబృందాన్ని నియమించాము.

ప్రాథమిక ఉత్పత్తులవ్యాపారంలో వచ్చిన ప్రత్యేకమయిన చిక్కులను గురించి చర్చలు జరిపాము. ఈ సమస్యలను పరిష్కరించడంలో "సామాన్య ఒప్పందం" ఎంతవరకు ఉపకరించగలదో చర్చించాము.

దిగుమతి వాణిజ్యం విషయంలో దిగుమతి మొత్తాలపై పరిమితులను అమలుజరుపవలసిన దేశాలతో సంప్రదింపులు జరిపాము. ఆ దేశాలు చెల్లింపుల శేషం విషయంలో యిబ్బందులను ఎదుర్కొంటున్నాయి. అంతర్జాతీయ వాణిజ్యం విషయంలో వివిధ దేశాలమధ్య ఏర్పడ్డవివాదాలను, విభేదాలను పరిష్కరించ గలిగాము.

లఘుపరిశ్రమల సలహాబోర్డు

హైద్రాబాద్, డిసెం 3

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి లఘుపరిశ్రమల సలహా బోర్డును ప్రభుత్వం ఏర్పాటుచేసింది. రాష్ట్రంలో లఘుపరిశ్రమల అభివృద్ధి సమస్యలను చర్చించి, వాటికి సహాయంచేసే విధానాలను గురించి కేవలం సలహా ఇవ్వటానికి మాత్రమే యీబోర్డు ఏర్పాటు జరిగింది. లఘుపరిశ్రమల శాఖామాత్యులు బోరు అధ్యక్షుడు ముగ్గురు అధికార సభ్యులు. 20 మంది అనధికార సభ్యులు ఉంటారు. బోర్డు కాల పరిమితి రెండేండ్లు.

అంతర్ రాష్ట్రీయ దొంగల ముఠా

హైద్రాబాద్, డిసెం 3

ఈ మధ్య అరెస్టు చేయబడిన దొంగల ముఠాపై భద్రాచలమ్ పోలీసు చార్జి షీటిను దాఖల్ చేసినది.

ఈ దొంగల ముఠాలో మొత్తం నలుగురు ఉన్నారు. వారు ఇట్టా అంకుడు, కె. నాగడు, ఎ. కోటయ్య. ఎం. వెంకటిగాడు.

ఈ జట్టు ఒక్క కాకినాడ పట్టణంలోనే పది దొంగతనాల జరిపినది

కాళిదాస జయంత్యుత్సవం

వరంగల్, డిసెంబరు 3

వరంగల్లు ప్రభుత్వ అధ్యాపక శిక్షణా కళాశాలలో "కాళిదాస జయంత్యుత్సవం" శ్రీ కె వెంకటేశ్వరరావు, లెక్చరర్ గారి అధ్యక్షతలో జరుపబడింది. మహాకవి కాళిదాసు కవితా ప్రాశస్త్యాన్ని గురించి శ్రీ ప్రమోద్ గణేశ్ లాల్ వరంగల్లు కళాశాల సంస్కృత అధ్యాపకులు ఉపన్యసించారు. కవిసమ్మేళనం కూడా ఏర్పాటు చేయబడింది యీ కవిసమ్మేళనలో శ్రీయుతులు కె. రామేశ్వరరావు మరియు గర్రేపల్లి సత్యనారాయణ రాజుగారలు పాల్గొన్నారు. వరంగల్లు రోటరీక్లబ్బువారు కూడా "కాళిదాసజయంతి"ని జరిపి యీ సందర్భంలో ఆంధ్రకవి శ్రీ విశ్వనాథ వెంకటేశ్వర్లుగారు కాళిదాసు కవితా ప్రాశస్త్యాన్ని గురించి ప్రసంగించారు.

... ...

గతరోజు వరంగల్లు జిల్లా మెడికల్ సోసియేషన్ సర్వసభ్య సమావేశములో హోమ్యాగాంధి మెమోరియల్ దవాఖానాలో శ్రీ అబుల్ కలాం సిద్ధీఖీ అధ్యక్షతన జరిగినది.

రెండవఆంధ్రప్రదేశ్ మెడికల్ కాన్ఫరెన్సును వరంగల్లులో వచ్చే నెల 6 వరి 7 మరియు 8 వ తేదీలలో జరుపుటకు నిర్ణయించబడి యీక్రింది వారితో కూడిన అహ్వానసంఘం ఏర్పాటుచేయబడింది

అధ్యక్షులు: డా॥ టి. యస్. మూర్తి గారు ఉపాధ్యక్షులు. డా॥ అబుల్ కలాం సిద్ధీఖి మరియు అరీఫుల్లా ఖాదిరీ గారలు. కార్యదర్శి: డా॥ యం. వి. ఆర్. ఆచార్యులు సంయుక్త కార్యదర్శి: డా॥ విశ్వనాథం; కోశాధికారి డా॥ ఐ. వెంకటరావుగారు.

ఆహ్వాన సంఘ సభ్యులుగా రు. 15 చెల్లించినవారందరూ తీసుకొనబడగలరని కూడా నిర్ణయం జరిగింది.

... ...

నర్సంపేట మల్టీపరపజ్ ప్రాజెక్టు అడ్వయిజరీకమిటి సమావేశం గతనెల 29వ తేదీన నర్సంపేటలో శ్రీ మోహిపిన్ పబ్లిక్ గారి అధ్యక్షతన జరిగినది. యీ సమావేశంలో అభివృద్ధి పనుల యొక్క అభివృద్ధినిగురించి విపులంగా చర్చలు జరిగినవి. సీడ్ ఫారమ్ మరియు నర్సరీ ప్రోగ్రామును ప్రాజెక్టు పనులనుండి తీసివేయుటకు నిర్ణయం కూడా జరిగింది.

... + ...

స్మాల్ సేవింగ్స్ క్రింద యీజిల్లాకు కేటాయించబడిన మొత్తంలో నుండి యింతవరకు యీ సంవత్సరం 11.27 లక్షల రూపాయలు వసూలుఅయినట్లు అధికారికంగా తెల్పబడింది.

కర్నూలులో గురజాడ వర్ధంతి

(మా. వి.)

కర్నూలు, డిసెంబర్ 3

"దేశమంటే మట్టికాదోయి, దేశమంటే మనుజులోయి" అనే గురజాడ గేయమువింటేనే ఒళ్ళుపులకరిస్తుంది" అని ఈ మధ్య ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్థానిక అభ్యుదయ కళా సమితివారు ఏర్పాటుచేసిన మహాకవి గురజాడ అప్పారావుగారి వర్ధంతి సందర్భంలో స్థానిక స్త్రీల కళాశాల తెలుగు లెక్చరర్ కుమారి ఆర్. డి. విమలగారు ప్రారంభిస్తూ పై విషయాలను వక్కాణించారు.

ఈ ఉత్సవాలకు కుమారి జానకి గారు అధ్యక్షత వహించారు. ఈమె 'కన్యాశుల్కం'నుగురించి, స్త్రీలకోసం ఏనాడో గురజాడ భావ కవిత్వంలో రచించారు" అని అన్నారు.

కుమారి విమలగారు గురజాడను గురించి ప్రసంగిస్తూ "నిర్భయంగా, నిర్మొగ మాటంగా,నిష్పక్షపాతికంగా నీతి, నియమాలతోను, వ్యావహారిక భాషతోను, ఏకతాణము తాళంతో "పుత్తడిబొమ్మ పూర్ణమ్మ"ను యింకా తదితర నాటకాలను రచించిన మహాకవి, ముత్యాలసరము, కాసుల, లవణరాజు కళ చందస్సుతో జాతీయభావాలను కలిగినవారు" అని తెల్పారు.

తదుపరి శ్రీ యం. డి. వెంకటసుబ్బయ్యగారు, గురజాడ జీవితమును, వారి కావ్యములు చదివి వినిపించారు. శ్రీ షేక్ దావూద్ సాహెబ్‌గారు వ్యావహారిక భాషలో రచించేందుకు గురజాడగారు గురువుగారు టూ బాడలు చూపించారు అని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలు నవంబరు 30 వ తేదీన జరుపవలసిందికొన్ని కారణాంతరాలవల్ల గత రాత్రి జరిగినవని ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కోదండ రామయ్యగారు చెప్పారు- అభ్యుదయ కళా సమితి కార్యవర్గము, అధ్యక్షులు శ్రీ డి. హనుమయ్య, ఉపాధ్యక్షులు శ్రీ ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ కోదండ రామయ్య, సహాయ కార్యదర్శులు శ్రీ డి. రామకృష్ణారెడ్డి, శ్రీ వై. డి. ప్రసాదరావు, సాహిత్య కార్యదర్శి శ్రీ యస్. బలరామయ్య, నాటక శాఖకు శ్రీ వై. డి. ప్రసాదరావుగార్లు.

తదుపరి పాలకొల్లు బాలికలదళంచే "పుత్తడిబొమ్మపూర్ణమ్మ", "పల్నాటి యుద్ధ" బుర్రకథలు చెప్పబడెను.

ప్రకటన

హైదరాబాద్ మ్యూజియంలో రు. 180-4-154 ఇ వి.6-190 స్కేలులో ఒక అసిస్టెంట్ క్యూరేటర్ పదవికొరకు 12-12-1958 వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి. అభ్యర్థి భారతీయుడై 1-9-1959 నాటికి 30 సంవత్సరములకు మించని వయస్సులో నుండవలెను. దరఖాస్తులో వయస్సు, జన్మస్థలం, విద్యాయోగ్యతలు, అనుభవం వగైరా వివరాలు పేర్కొనవలెను. అసర్టిఫికెట్ల సరియైన నకళ్లు జతపరచవలెను

ఎ. ప్రభుత్వోద్యోగులు తమ అధికారులద్వారా దరఖాస్తులు పంపుకోవలెను.

బి ఒక వ్యక్తికి ఒకరికంటె ఎక్కువమంది భార్యలు జీవించివున్నయెడల అతడు యీపదవికి అర్హుడుకాడు. కాని ఆ విధంగా భార్యలను కలిగియుండుటకు ప్రత్యేక కారణములున్నవని సంతృప్తిపడితే ప్రభుత్వం అట్టి వ్యక్తికి యీ నిబంధననుండి మినహాయింపు మంజూరు చేయవచ్చు.

సి దరఖాస్తుదారు 1. ఉస్మానియా లేక ఇతర ఆమోదించబడిన విశ్వవిద్యాలయమునుండి ఇండాలజీ లేక సంస్కృతపు శాఖలోనైనా ఎం.ఎ. పట్టము పొంది యుండవలెను. 2. రాష్ట్రంలోని ప్రాంతీయభాష తెలిసి యుండవలెను.

సం. పి. శ్రీనివాసాచార్
డైరెక్టరు
ఆంధ్రప్రదేశ్ పురావస్తుశాఖ, గన్‌ఫౌండ్రి
హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

పనిపేరు:- మూసీనదికి అడ్డముగా వడ్డిమడుగు గ్రామము దగ్గర కొత్త చెరువు, పొదిలి తాలూకా, నెల్లూరు జిల్లా

సూపరింటెండింగు ఇంజనీరుగారి ఆఫీసులో 30-12-58 సాయంత్రం 4 గం. వరకు పై పనికి కె 2 కాంటాక్టు ఫారములో సీల్డు టెండర్లు తీసికొనబడును.

టెండరు డాక్యుమెంట్ల దరఖాస్తు ఆఖరు తేది	...19-12-58
టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	...రు. 10.20
టెండరు ధరావత్తు రుసుము	...రు. 7500
అదనపు హామీ రుసుము	...రు. 7500

సం. బషీరుద్దీన్ అహ్మద్ ఖాన్
సూపరింటెండింగ్ ఇంజనీయరు, నెల్లూరు సర్కిల్, నెల్లూరు

వేలము ప్రకటన

తాకట్టుపెట్టిన బంగారునగల వేలము

కీ॥ శే॥ నారాయణప్రసాద్ గారి సులసిహారము తు॥ 7-00 బరువుకలది. తేది 9-12-58 మంగళవారము రోజున మధ్యాహ్నము 12-00 గంటలకు స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియా సుల్తాన్‌బజారు హైదరాబాదు ఆంధ్ర ప్రదేశు ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడును.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

వాయిదాపడిన హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం డిసెంబర్ 12 వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు యీ క్రింది అంశాల పరిశీలనకు దారుషఫా లోని కార్పొరేషన్ హాలులో సమావేశమౌతుంది

21-11-58 తేదీ గల 18 వ నంబర్ అజండా లోని 3. 6 నుండి 10, 14 నుండి 17, 19 నుండి 27 అంశాలు.

బి. కె. కపూర్,
మునిసిపల్ సెక్రెటరీ.

అతిత్వరలో వచ్చుచున్నది.

వేలాది ప్రజల నాకర్షించు అసమాన చిత్రము

వెండితెర నలంకరించుచున్నది.

Ceilde, Milles'

"THE TENCOMMAND MENTS"

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము (In Vistavision)

PLAZA - ప్లాజా

Secunderbad, సికింద్రాబాద్.

సేఫ్ డిపాజిట్ లాకర్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

మెయిన్ ఆఫీసు, హైద్రాబాద్ నందు

మీ విలువగల నగలను భద్రపరచుట

మరియు

మంచి ప్రదేశములలో వ్యాపారములు నిర్వహించుటకు సౌకర్యములు చేకూర్చబడినవి.

వివరములకు సంప్రదించండి.

నేడు మాత్రమే.

కుటుంబములకు దివ్యమైన సందేశమునిచ్చు ఉత్తమకథావస్తువు

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే!

తారలు: జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్లు, కుటుంబరావు, గిరిజ, ప్రమీల.

సాగర్ హైదరాబాద్. (Cima)

చిత్రా సికింద్రాబాద్. పూర్ణా రిలీజ్.

ప్రేక్షకుల కోరికపై ఆదివారము వరకు పొడిగించబడినది.

(RODAN) "రోడన్"

(PLAZA) ప్లాజా

సికింద్రాబాద్. ఫోన్: 6555.

2000 సంవత్సరములలో కని విని ఎరుగని చిత్రము.

పేరెన్నికగన్న వేలాది నటవర్గముతో పంచరంగుల చిత్రము.

(Cima)

రేపే బ్రహ్మాండమైన విడుదల.

భారతదేశములోని అరణ్యప్రదేశముల చిత్రించిన ప్రప్రథమ చిత్రము.

హోమి వాడియా వారి

జింబో

(హిందీలో పూర్తి పంచరంగుల చిత్రము)

తా॥ చిత్రా, ఆజాద్ (జింబో) కృష్ణకుమారి, అచలసహదేవ్, బి. యమ్ వ్యాస్

ఒకే పర్యాయం:

ప్రభాత్ - హైద్రాబాద్. & అలంకార్ - సికింద్రాబాద్.

శుక్ర, శని. ఆదివారము 4 ఆటలు: 12-00, 3-15, 6-15 మరియు 9 30
సోమవారమునుండి ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, మరియు 9-30

శుక్ర, శనివారములు 3 ఆటలు: 3-15, 6-15 మరియు 9-30
ఆదివారం 4 ఆటలు: 12-00, 3-15, 6 15, 9-30

రెండు థియేటర్లలోను ప్రతిరోజు ఉ॥ 10-00 గంటలనుండి 1.00 గం॥ వరకు అడ్వాన్సుబుకింగ్.

ఉచిత ప్రవేశములు లెల్లనేరవు

మరియు

బెంగుళూరు సిటీలో: మెజిస్టిక్: బెంగుళూరు కాంట్; రూప్‌మహల్.
మైసూరు: ప్రభా; దేవంగెరి: ఆశోక్; షిమోగ; శ్రీకృష్ణ.

హిందీ అండ్ తెలుగు చిత్రముల పూర్తిహక్కులు:
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల:- సికింద్రాబాద్ వారివి
హెడ్డాఫీసు: విజయవాడ.

(Cima)



ఉషా కుట్టుమిషనులు

సగదు లేక వాయిదా పద్ధతులపై పొందవచ్చును.

వీన ఆకర్షణీయ సులభమైన, వాయిదాపద్ధతు లో ప్రవేశపెట్టబడినవి.

తయారు చేయువారు: ది తైజ ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్- కలకత్తా.

డిస్ట్రిబ్యూటర్స్:-

నథూలాల్ జీ

గన్ ఫౌండ్రి హైదరాబాద్. (A. A.) ఫోన్: 5118.

రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6416

మహాత్మాగాంధి రోడ్. సికింద్రాబాద్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad (A. P.)